నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
19 జనవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## టీడీపీ-జనసేన
# అన్‌స్టాపబుల్



### చెత్త మీద కూడా పన్నువేసిన చెత్త ముఖ్యమంత్రిని ఇంటికి పంపండి

- మన శక్తిని ఎవరూ ఆపలేరు, టీడీపీ-జనసేన శక్తి అన్ స్టాపబుల్
- రా.. కదలి రా సభను దేశ రాజకీయాలను తిరగరాసిన ఎన్టీఆర్ పుట్టినగడ్డపై పెట్టడం పూర్వ జన్మ సుకృతం
- ఎన్టీఆర్ అంటే పౌరుషం, సంక్షేమం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం.
- గుడివాడలో టీడీపీ రా.. కదలి రా సభలో చంద్రబాబు

2లో

## స్వంత ఇంటి కలలు
## నిజం చేయాలనదే లక్ష్యం



**రుణ సహాయంతో పాటు వడ్డీ మాఫీ చేయడం ద్వారా నిర్మాణాలను పూర్తి..**

**జిల్లాకు చెందిన 17,861మంది లబ్ధిదారులకు రూ.2.06 కోట్ల వడ్డీ రాయితీ...**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : సొంత ఇంటిలో ప్రశాంత మైన జీవనాన్ని గడపాలనే నిరుపేద మహిళల కలను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహాలను మంజూరు చేయడంతో పాటు ఆర్థిక చేయుతను ఇచేందుకు బ్యాంకుల నుండి రుణ సహాయాన్ని అందించడమే కాక తీసుకున్న రుణం పై పూర్తి వడ్డీ రాయితీ ఇవ్వడం ద్వారా నిర్మాణాలను పూర్తి చేసి లేని పేదవాని సొంత ఇంటి కల సాకారం చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మిగతా 2లో...

## ప్రజా సహకారం
# అవసరం

**దేశానికి మణి దీపం అంబేద్కర్ మహనీయుని కాంస్య విగ్రహం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, సీపీ కాంతి రాణా టాటా**



వివరాలు 2లో...

## రూ. 10.80లక్షల విలువ గల
# సిగరెట్స్ స్వాధీనం



**బయెూ స్టీమ్లెన్స్, పురుగు మందులు స్వాధీనం**

**గుంటూరులో ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలపై విజిలెన్స్‌దాడులు**

వివరాలు 2లో



# మంగళగిరిలో..

**అలజడి రేపుతున్న వైసీపీ బీసీ కార్డు**

**రెండుగా చీలిన ఆర్కే టీం/వైసీపీ సోషల్ మీడియా**

**వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో దామర్ల కుబేరస్వామి**

**బీసీ సంకల్ప సభ పేరుతో బలప్రదర్శనకు సిద్ధమైన పారేపల్లి మహేష్**

మంగళగిరి, మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గ వైసీపీలో బీసీ కార్డు అలజడి రేపుతుంది. మంగళగిరి ఎమ్మె ల్యే ఆర్కే ఇటీవల పార్టీకి, పదవికి రాజీనామా చేయగా,

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

## స్వంత ఇంటి కలలు.. నిజం చేయాలనదే లక్ష్యం

జగనన్న కాలనీలలో గృహా నిర్మాణాల కొరకు బ్యాంకుల నుండి రుణాలు పొందిన మహిళలలకు వడ్డీ రాయితీ ఆర్థిక సహాయాన్ని గురువారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా పేద అక్కచెల్లెమ్మల ఖాతాలలో జమ చేశారు. కార్యక్రమాన్ని నగరంలోని కలెక్టరేట్‌లోని ఏవిఎస్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం జిల్లాకు చెందిన లబ్దిదారులకు వడ్డీ రాయితీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా నిర్మాణాలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రభుత్వం అందస్తున్న ప్రోత్సాహంతోపాటు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం ముందస్తు పెట్టుబడి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక చేయూతకు అదనంగా ఆయా ఇంటి నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేసిన వెంటనే తదుపరి దశ నిర్మాణం కోసం ముందస్తు ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు. గృహా నిర్మాణాలను వేగవంతం చేయాలని సంకల్పంతో పెట్టుబడి మొత్తాన్ని దశల వారీగా లబ్దిదారుల ఖాతాకు జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 55,942 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.35 వేలు చొప్పున రూ.197.08 కోట్ల మేర అదనపు రుణ సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు. ఆ రుణాలు తీసుకున్న లబ్దిదారులు తదుపరి దశకు చెందిన ఇళ్ళ నిర్మాణ పురోగతి సాధించిన వారిలో ఇప్పటి వరకూ 17,861మందికి రు.2.063 కోట్ల మేర తొలి విడత వడ్డీ రాయతీ సొమ్ము ఆయా లబ్దిదారుల ఖాతాకు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క లబ్దిదారులు సొంత ఇంటి నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహం ద్వారా ప్రయోజనం పొందచ్చునని డిల్లీరావు పేర్కొన్నారు. నిరు పేదల సొంతింటి కల సాకారం చేయాలన్న లక్ష్యంతో ఇంటి నిర్మాణానికి పావలా వడ్డీకే రూ.35వేల చొప్పున బ్యాంకు రుణం కూడా అందిస్తున్నామని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డిప్యూటి మేయర్లు అవుతు శైలజారెడ్డి, బెల్లందుర్గ, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండి శివశక్తిపుణ్యశీల, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, లీడ్‌క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ ఝాన్సీరాణి, హౌసింగ్ పిడి యం. రజినికుమారి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో అలజడి రేపుతున్న వైసీపీ బీసీ కార్డు

టీడీపీ నుండి వైసీపీలో చేరిన గంజి చిరంజీవికి వైసీపీ నియోజకవర్గ సమన్వకర్త బాధ్యతలు అప్పగించారు. చిరంజీవిని ఇన్చార్జ్‌గా ప్రకటించటంతో వైసీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గతం గంజి చిరంజీవిని వెంటాడుతుం డగా, సమన్వకర్తగా ముందుకు వెళ్తున్న తరుణంలో మంగళగిరి పట్టణానికి చెందిన పద్మశాలీయ సామాజిక వర్గానికి చెందిన నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మరికొందరు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు మద్దతు ప్రకటిస్తున్నారు.

**రెండుగా చీలిన ఆర్కే టీం/వైసీపీ సోషల్ మీడియా**

మరొ పక్క ఆర్కే వర్గీయులుగా ముద్రపడిన వైసీపీ నేతలు గంజికి బాధ్యతలు అప్పగించటంతో మిన్న కుండిపోయారు. నేటి వరకు గంజికి దూరంగా ఉంటున్నారు. ఆర్కే టీం, వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా రెండుగా చీలిపోయింది. కొందరూ చిరంజీవి బాట లో నడుస్తుండగా, మరి కొందరూ మిన్నకుండిపోయారు. ఆర్కే షర్మిల బాటలో నడుస్తానని ప్రకటించిన నేపథ్యంలో వైసీపీ నేతల దారి ఏటు అనేది ప్రశ్నార్ధకంగా మారింది. జగన్ బాట లేదా ఆర్కే వైపు మొగ్గు అనేది తెలియాల్సి ఉంది.

**వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో దామర్ల కుభేరస్వామి**

**బీసీ సంకల్ప సభ పేరుతో బలప్రదర్శనకు సిద్దమైన పారేపల్లి మహేష్**

మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో మం గళగిరికి చెందిన పలువురు కీలక నేతలు ఉన్నారు. మాజీ కౌన్సిలర్ ఉడుతా శ్రీనివాసరావు, న్యాయ వాది కొసనం శ్రీనివాసరావు ప్రయత్నాలు చేస్తుం డగా, నేనున్నాను అంటూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మంగళగిరి బైపాస్ రోడ్డులో గురువారం బీసీ సంకల్ప సభ పేరుతో బలప్రదర్శనకు సిద్దమైయ్యారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల వైసీపీ ఆధిష్టానం వద్ద నిప్పులు చేరిగారు. పార్టీ కి ముందు నుండి పని చేసిన వారికి గుర్తింపు లేకుండా చేశారని అసహానం వ్యక్తం చేశారు. ఇటీవల సీనియర్ వైసీపీ నేత, తొలి నుండి పార్టీ కొసం పని చేసిన మాజీ ఎమ్మెల్సీ దామర్ల రామాకాంత రావు మనువడు దామర్ల కుభేరస్వామికి ఆధిష్టానం పిలుపు వచ్చినట్లుగా ప్రచారం జోరందుకుంది. మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహోత్తమ సంఘం ప్రధాన కార్యదర్శిగా, ఎపి పద్మశాలీయ సంఘం ఉపాధ్యక్షు లుగా కొనసాగుతున్న దామర్ల కుభేరస్వామి ఆర్థికంగా బలమైన వ్యక్తి, నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు కావటం కలసివచ్చింది.

మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ నాదే అంటూ గంజి చిరంజీవి తన పని తాను చేసుకు పోతుండగా వైసీపీ శ్రేణుల్లోనూ, ప్రజలల్లో అపన మ్మకం నెలకొందనే అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. మన అభ్యర్ది ఇతనే అని నియోజకవర్గంలో వైసీపీ కీలకమైన నేతలు కూడా స్పష్టంగా ప్రకటన, తెలియ చేయాలేని, బహిరంగ పరచలేని పరిస్దితి ఇందుకు నిదర్శనంగా కనపడుతుంది. ఐ ఫ్యాక్ నేటికి ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్న అశావాహుల నుండి సమగ్ర వివరాలు సేకరిస్తున్నే ఉన్నారు. ఆధిష్టానం నుండి అశావాహులకు పిలుపులు వస్తున్నే ఉన్నాయి. వైసీపీ ఆధిష్టానం వైసీపీ మంగళగిరి ఎమ్మెల్యే టిక్కెట్ పై ఎప్పుడు చిక్కుముడి విప్పుతుందో వేచి చూడాల్సిందే..

# టీడీపీ-జనసేన అన్‌స్టాపబుల్







**గుడివాడ, మేజర్ న్యూస్:** అభివృద్ధి చేతగాక చెట్టపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని చంద్రబాబు కోరారు. రా.. కదలు రా టీడీపీ సభను గురువారం సాయంత్రం గుడివాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీఆర్ పుట్టిన గడ్డపై రా.. కదలి రా సభ పెట్టడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఎన్టీఆర్ అంటే తెలుగు పౌరుషం, ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక న్యాయం అన్నారు. నిమ్మకూరులో పుట్టి చిత్ర సీమను ఏలి, పార్టీపెట్టి, తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అన్నారు. ఎదురువస్తే తొక్కుకుంటూ పోయే సైన్యం ఉన్న పార్టీ టిడిపి అన్నారు. దేశానికి మహామహుల్ని అందించిన కృష్ణా జిల్లా అన్నారు. సంక్రాంతి కోసం పల్లె పిలుస్తోంది రా కదలి రా అని తన సతీమణి భువనేశ్వరి పిలుపు ఇస్తే దేశవ్యాప్తంగా స్థిరపడిన వారు లక్షలాదిగా సొంత గ్రామాలకు తరలివచ్చారన్నారు. మన ముఖ్య మంత్రి మాత్రం ఆర్టిఫీషియల్ గా ఇంటి పక్కనే దేవాలయం కట్టేశారు. ఇలాంటి వారా మనకు కావసింది అన్నారు. టీడీపీ నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయా లేదా అని ప్రశ్నించారు. రైతుకు గిట్టుబాటు ధరలు వస్తున్నాయా లేదా అన్నారు. ఎంతకాలం చేతగాని ముఖ్యమంత్రిని పెట్టుకుని కష్టాలు అనుభవించాలి, వచ్చే ఎన్నికల్లో వైసీపీని సాగనంపాలని కోరారు. టిడ్కో ఇళ్లు 90శాతం కడితే 10 శాతం పూర్తి చేయలేకపోయిన వాళ్ళు 3రాజధానులు కడతారంటా పరిపాలన చేతకాని ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలి తమ్ముళ్లూ అంటూ కోరారు. స్థానిక ఎమ్మెల్యే కొడాలి నానిని ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి నిల్లు అవినీతి ఫుల్లు ఎలా బరాయిస్తున్నారని ప్రశ్నించారు. నాదగ్గరే ఓనమాలు నేర్చుకుని నాకే పాఠాలు చెప్పే స్థితికి వస్తే ఎట్టా తమ్ముళ్లూ చూపిస్తానని హెచ్చరించారు. గుడ్లవల్లేరు, నందివాడ, గుడివాడ మండలాల్లో మట్టి మాఫియా నడపడం, భూకబ్జాలు, పేకాట, క్యాసినో వంటి దుర్మార్గపు పనులుచేసే వ్యక్తినా మీరు గెలిపించుకునేది అని ప్రశ్నించారు. అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యేతో ఎంతకాలం ఇబ్బంది పడతారని అడిగారు. మానికొండ - గుడివాడ, అవనిగడ్డ - కోడూరు, పామర్రు - గుడివాడ రోడ్లు మళ్లీ మనమే పూర్తిచేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మన శక్తిని ఎవరూ ఆపలేరని, టీడీపీ-జనసేన శక్తి అన్ స్టాపబుల్గా చెప్పారు. టీడీపీ ఎవరికీ భయపడదని మంచిగా మీ పనులు చెయ్యండి, సహకరిస్తామన్నారు. తను 15యేళ్లు, ఎన్టీఆర్ 8యేళ్లు ముఖ్యమంత్రులుగా పనిచేసామన్నారు. మనం ఖరినంగా ఉంటే ఈ గంజాయి మొక్కలు పెరిగేవా అని ప్రశ్నించారు. ఒకడేమే సంక్రాంతి సంబరాలు, ఆర్థిక మంత్రి అప్పుల కోసమే అన్నట్టు చెప్పారు.

అప్పులు చేసేది, దుర్మార్గాలు, నేరాలు చేసేది, బూతులు తిట్టేది వీళ్ళుఅని చెప్పారు. ఈ అప్పులు ముఖ్యమంత్రి కడతాడా, సాక్షి పేపర్ కడుతుందా అని ప్రశ్నించారు. దీనికి ముందు టీడీపీ గుడివాడ ఇన్చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి, పలువురు నాయకులు మాట్లాడారు. పవన్ తిట్టేందుకు ఒక మంత్రి, లోకేష్ ను, నన్ను, టీడీపీ ని తిట్టెందుకు ఇలా అభివృద్ధిని మరచి తిట్ల పురాణాలతో కాలక్షేపం చేయడమేనన్నారు. గన్నవరం పేరు చెప్పడమే నాకు ఇష్టం లేదు. వీళ్ళంతా గంజాయి మొక్కలని తెలియదన్నారు. ఇలా బందరు, పెడన, పామర్రు, అవనిగడ్డ, ఈ చుట్టుపక్కల ఎమ్మెల్యేల గురించి చెబుతూ జిల్లాలోని ఏడుగుర్ని వచ్చేఎన్నికల్లో సాగణంపాలని కోరారు. గుడివాడ అదిరింది, వైసీపీ నాయకుల్లో రైళ్లు పరిగెడుతున్నాయి, ఏఒక్క కార్యకర్త విశ్రమించిద్దాన్నారు. ఇంకా 82రోజులు ఇంటింటికీ వెళ్లి పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ నారాయణ రావు, దేవినేని ఉమా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, నెట్టం రఘురాం, వర్ల రామయ్య, పిన్నమనేని వెంకటేశ్వర రావు, బాబ్జీ, యలవర్తి, ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్, కేశినేని చిన్ని, కంభంపాటి రామ్మోహన్, జనసేన నాయకులు బండి రామకృష్ణ, గుడివాడ ఇన్చార్జి శ్రీకాంత్, గుత్తా చంటి, పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రూ.10.80 లక్షల విలువ గల సిగరెట్స్ స్వాధీనం

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బెంగుళూరు నుండి గుంటూరు కు రాజేష్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా అక్రమంగా అనుమతులు లేని నిషేధించబడిన, ఆరోగ్యముకు హానికరమైన సిగరెట్స్‌ను దిగుమతి చేసుకొని ఏ విధమైన టాక్స్‌లు చెల్లించకుండా విక్రయిస్తున్నారని సమాచారం గురువారం విజిలెన్స్ అధికారులకు వచ్చింది. ఈ సమాచారంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో గురువారం. విజిలెన్సు అధికారులు స్థానిక పాత గుంటూరు పోలీసు అధికారుల తో కలసి గుంటూరు లోని సీతారామ నగర్ 3 వ లైన్ లో వున్న రాజేష్ ట్రాన్స్‌పోర్ట్ పార్సిల్ ఆఫీసును తనిఖీ చేసినారు. ట్రాన్స్‌పోర్ట్ పార్సిల్ ఆఫీసు ఎల్ ఆర్ కాపీలను తనిఖీ చేశారు. బెంగళూరు నుండి గుంటూరు కు 21,600 "గోల్డ్ స్టాగ్" సిగరేట్స్ ప్యాకెట్స్ విలువ రూ.10,80,000/- కలవి నరసరావుపేటకు చెందిన మహేశ్ బాబు, తెనాలికి చెందిన సాయిరాం అనేవారు తెప్పించారు. నట్లు, ఈ స్టాక్ కుఏ విధమైన టాక్స్ లు చెల్లించనట్లు కనుగొన్నారు. పాకెట్స్ పై "ఆరోగ్యము కు సంబంధించిన హెచ్చరికలు, తయారు తేది, తయరు దారు చిరునామా" మెదలగు వివరములు లేవు.

ఈ ఉల్లంఘించినందుకు కనుగొన్న ఈ బ్రాండు సిగరెట్స్ మొత్తం విలువ రూ.10,80,000/-గలవిగా గుర్తించారు వీటిని అధికారులు స్వాధీన పరుచుకొన్నారు. నరసరావుపేటకు చెందిన మహేశ్ బాబు, తెనాలికి చెందిన సాయిరాం పై పాత గుంటూరు పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్స్ శ్రీహరిరావు, ఎస్.శ్రీనివాసులు రెడ్డి, స్థానిక పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**పార్సిల్ ఆఫీసుల్లో పురుగు మందులు**

**బయో స్టిమ్యులెంట్స్ స్వాధీనం**

పురుగు మందులు, బయో స్టిమ్యులెంట్స్ వివిధ పార్శిల్ కంపెనీల వాహనముల ద్వారా గుంటూరు కు తెప్పించి నిల్వ చేసి, లైసెన్స్ లేకుండా అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు అధికారులు గురువారం దాడులు నిర్వహించారు., ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి కె.ఈశ్వరరావు ఆద్వర్యములో గురువారం విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు, స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి గుంటూరు నగరంలోని ట్రాన్స్ పోర్ట్ పార్శిల్ ఆఫీసులలో తనిఖీలు నిర్వహించారు..

**ఏఎన్ఎల్ పార్సెల్ ఆఫీసు**

ప్రసిద్ధ సింజెంట ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన, "సిముడిస్" పురుగు మందు "125 లీటర్స్" బి. శివ కృష్ణ అనే వ్యక్తి తెలంగాణ లో తక్కువ ధరకు కొని, ఏ ఎన్ ఎల్ పార్సిల్ ద్వారా ఏటువంటి బిల్లులు లేకుండా, వినుకొండ కు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. 125 లీటర్ల పురుగులమందు విలువ రు. 3,32,375/- ఉంటుందని గుర్తించారు. దీనిని స్వాధీన పరుచుకొన్నారు. 6 ఏ కేసు నమోదు చేశారు.

**సింధూ పార్సెల్ ఆఫీసు**

వ్యవసాయ శాఖ వారి ఏటువంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన బయో ఉత్పత్తులు "గ్లోబస్" అనే బయో స్టిములెంట్ 210 లీటర్లు విలువ రూ. 2,00,000/- గల వాటికి అమ్మకాలు నిలుపుదల చేయటమైనది. పై తనిఖీలలో విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ వ్యవ సాయ అధికారి రమణ కుమార్,, ఇన్స్పెక్టర్స్ ఏ. శ్రీహరి రావు, ఎస్.శ్రీనివాసులు రెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా సహకారం అవసరం

**దేశానికి మణి దీపం అంబేద్కర్ మహనీయుని కాంస్య విగ్రహం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, నగర పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నేడు మనం అనుభవిస్తున్న రాజ్యాంగబద్ధమైన హక్కులకు ఆద్యుడు, భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన ఒక మహనీయుని జ్ఞాపకాన్ని విగ్రహం రూపంలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన జిల్లాలో ప్రతిష్టించడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ కానున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వస్తున్న 1.50 లక్షల మంది ప్రజలకు ఆతిథ్యం ఇవ్వటం మన బాధ్యత అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను నగర ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు. ఈ విగ్రహం గొప్పదనం గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ వరలక్ష్మి అనారోగ్యంతో మృతి






**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** పట్టణ మున్సిపల్ ఛైర్పర్సన్ మండవ వరలక్ష్మి గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. పరిస్థితి విషమించడంతో ఆమెను ఈరోజు ఉదయం హైదరాబాద్ నుంచి నందిగామకు తీసుకొచ్చారు. స్వగృహానికి చేరుకున్న కొద్దిసేపటికే ఆమె మృతి చెందారు. ఆమె భౌతిక గాయాన్ని పలువురు ప్రముఖులు పట్టణ ప్రజలు సందర్శించిన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేలు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వరలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. కుటుంబ సభ్యులు మండవ పిచ్చయ్య, భవాని శంకర్ లను పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణ శివారు వారి స్వగ్రామం నుండి పట్టణ పురవీధుల్లో భారీ అంతిమయాత్ర నిర్వహించారు. అందరి మన్నలను పొందిన వరలక్ష్మి లేదనడంతో పట్టణ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఈ అంతిమయాత్రలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, మండవ అభిమానులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వరలక్ష్మి కి నివాళులు



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్ :**పురపాలకసంఘ కార్యాలయములో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆధ్వర్యంలో గురువారం అనారోగ్య కారణాల వలన మృతిచెందిన పురపాలక సంఘం చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మండవ వరలక్ష్మి ప్రజలతోను, కార్యాలయ సిబ్బందితో సహృదయం మెలిగే వారు అని తెలిపారు. అంతేకాకుండా ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అంకిత భావంతో పనిచేసేవారు అని, పట్టణాభివృద్ధికి ఎంతగానో శ్రమించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశిల్పం ఆవిష్కరణ బౌద్ధ సంప్రదాయ పద్ధతిలోనే జరగాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ బుద్ధిష్ట్ దోవా గోవర్ధన్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించడం అభినందనీయమని, ఆ మహనీయుడు నమ్మిన బౌద్ధ దమ్మం విధానంలోనే ఈ వేడుక జరగాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ బుద్ధిష్ట్ దోవా గోవర్ధన్ కోరారు. గురువారం అయిన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని కాదని రాజ్యాంగేతర పాలన చేసిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఆయన 125" విగ్రహం ఏర్పాటు చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ శిల్పం ఎస్సీ నిధులతోనే ఏర్పాటు చేయడం మీ చిత్తం శుద్ధికి తార్కాణం అని నమ్మించి గొంతు కోయడం అంటే ఇదేనని ఈ కార్యక్రమం రుజువు చేస్తుందన్నారు.



70 వేల కోట్ల రూపాయల ఎస్సీ నిధులను దారి మళ్లించి 401 కోట్ల ఆ మహా శిల్పంతో మిమ్మల్ని మాయ చేయడం తమ రాజకీయం కోసమే కదా అన్నారు. బలహీన వర్గాలల్లో అసహనం పెరిగిందని గ్రహించి ఎన్నికల వేళ వారిని ప్రసన్నం చేసుకోవడానికే ఈ ప్రయోగం చేస్తున్నారని అన్నారు. ఈ 4 సంవత్సరాల మీ పాలనలో ఒక్క ఎస్సి, ఎస్టీ, బీసీ, అనే పేర్లతో ఏదైనా ఒక లోను గాని వ్యాపార సబ్సిడీ రుణం గాని ఇతర సహకారం గాని ఇచ్చిన దాకలాలు ఈ ప్రభుత్వంలో లేవని ఆ వ్యతిరేకత ను అదుపు చేయడం కోసమే ఈ ప్రయోగం చేస్తున్నారన్నారు, విగ్రహాలు భావితరాల స్ఫూర్తికి ఉపయోగపడతాయని బడుగుల బతుకులు ఆర్థిక ఆదాయ మార్గాలు చూపిస్తే అభివృద్ధి చెందుతాయని నేటి పాలకులు అది గ్రహించాలని హితవు పలికారు. ఏది ఏమైనా రేపటి భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణను విజయవంతం చేయాలని కార్యకర్తలకు అభిమానులకు అయన పిలుపునిచ్చారు.

# నాది...నానిది ఒకటే మాట..



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నాది...ఎంపీ కేశినేని నానిది ఒకటే మాట అని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు అని, మిగతా సందర్భాలలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేశారుప్రజలకు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని)కృషి అభినందనీయమన్నారు. మైలవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంపీ కేశినేని నానితో కలసి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ 17 గ్రామాలకు సంబంధించిన తాగునీటి ట్యాంకర్లను (ట్రాక్టర్ల సాయంతో నడిచేవి) గురువారం అందజేశారు. 5వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఒక్కో ట్యాంకర్ రూ.2.50 లక్షల వ్యయం కాగా మొత్తం రూ.42.50 లక్షల

### ఎంపీ కేశినేని నాని కృషి అభినందనీయం

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

ఎంపీ నిధులను వెచ్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్లలో తన హయాంలో మైలవరం నియోజవర్గ సమస్యలపై ఎంపీ కేశినేని నాని ఎప్పుడూ సామాజిక స్పృహతో స్పందిస్తూ అప్పట్లో వేరే పార్టీలో ఉన్నప్పటికీ, తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. ఎంపీ నిధుల నుండి తను కోరినట్లు రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేసి, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఎంపీ నానికి మైలవరం నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనికి నాని ని సాద రంగా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా ఐకమత్యంగా కృషి చేస్తామన్నారు.

**ట్యాంకర్లు అందజేసిన గ్రామాలు ఇవే**

మైలవరం మండలంలోని చంద్రాల, కనిమెర్ల తండా, కీర్తిరాయుని గూడెం, తోలుకోడు, సీతారాంపురం తండా, గణపవరం, మొర్సుమిల్లి, వెల్వాడం, వెదురుబీడెం, ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ, కొటికలపూడి, ఈలప్రోలు, దాములూరు, కాచవరం, మూలపాడు, తుమ్మలపాలెం, గుంటు పల్లి గ్రామాలకు సంబంధించి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు, కార్య దర్శులకు ట్యాంకర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రా... కదలిరా మహా సభకు భారీగా తరలిన టీడీపీ నేతలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గురువారం మధ్యాహ్నం గుడివాడ గడ్డ పై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న భారీ సభకు నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల నుండి ఆ పార్టీ నేతలు భారీగా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో గురువారం తరలివెళ్ళారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా వైసీపీ అరాచక పాలనలో విసుగు చెందిన ప్రజలు సైకో పాలన రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి గుడివాడలో నిర్వహిస్తున్న రా....కదలిరా సభకు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మద్దతు పలికేందుకు భారీ ర్యాలీగా తరలివెళ్ళారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని, పార్టీల నేతలు కేరింతలు కొడుతూ తరలివెళ్ళారు. తరలివెళ్ళిన వారిలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి, మహిళా పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ నేతలు, ముఖ్యులు, కార్యకర్తలు ఉన్నారు.

## 20న శోభాయాత్ర

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 20 వ తేది శనివారం శ్రీరాముని శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వహిందు పరిషత్ అవనిగడ్డ ప్రఖండ తెలిపారు. హిందు బంధువుల చిరకాల వాంఛ అయిన అయోధ్య శ్రీరాముని జన్మభూమిలో 22 వ తేది సోమవారం మధ్యాహ్నం గం॥ 12.32 నిమిషాలకు బాలరాముని ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా 20 వ తేది శనివారం ఉదయం 10 గంటలకు అవనిగడ్డ గాలిగోపురం ఆవరణలో గల లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థానం నుండి విశ్వ హిందు పరిషత్ ఆర్.ఎస్.ఎస్ హిందు బంధువుల సమన్వయంతో శ్రీరాముని పాదయాత్ర అవనిగడ్డ ప్రధాన రహదారిలో మేళతళాలతో శ్రీరాముని నామంతో వంతెన సెంటర్‌లో గల ప్రసన్నాంజనేయ స్వామి సన్నిదికి చేరి స్వామి వారిని సేవిం చి తిరిగి లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థానానికి శోభాయాత్ర నిర్వహించ నున్నట్లు విశ్వహిందు పరిషత్ అవనిగడ్డ ప్రఖండ అన్నపరెడ్డి కృష్ణ గురువా రం విలేకరులకు తెలిపారు. ఈ శోభాయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొని శ్రీరాముని దివ్య మంగళ శాసనములు పొందగలరని ప్రార్థించారు.

## ఘనంగా గిడుగు రుద్రరాజు పుట్టినరోజు వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయం గురువారం ప్రియతమ నాయకులు ఆలిండియా కాంగ్రెస్స్ పార్టీ వర్కింగ్ కమిటీ సి డబ్ల్యూ సి గిడుగు రుద్రరాజు పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగినవి. ఈ వేడుకలలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రస్ పార్టీ (డీసీసీ ) అధ్యక్షులు బొర్రా కిరణ్, పార్టీ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్ లు పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ,మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఉమ్మడి రాష్ట్రము లో ఎమ్మెల్సీగా, ఆనాటి ముఖ్యమంత్రులు వైఎస్.రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య తో అలాగే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో పనిచేసిన అనుభవం అలాగే ఈ రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు కృషిని మరువలేనిదని ఈ సందర్భంగా బొర్రా కిరణ్ గుర్తు చేసారు. ఎంతో మంది కాంగ్రెస్స్ పెద్దలు పార్టీ అండతో పదవలు పొంది ఆర్ధికంగా బలపడి తల్లి లాంటి ఈ కాంగ్రెస్స్ పార్టీని వదలి వెళ్లిన కూడా గిడుగు రుద్రరాజు పార్టీ ని వదలక అంటిబెట్టుకొని వుండటం వలన వారి చిత్తశుద్ధిని నిజాయతీని గమనించిన అధిష్టానం 2022 లో ఆంధ్ర రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్స్ కమిటీ అధ్యక్షులు గ అవకాశం ఇవ్వటం జరిగింది. గత 13 నెలలుగా పార్టీకి వారు చేసిన కృషిని చూసి పార్టీ పట్ల వారు నిబద్ధతను గమనించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ లు గిడుగును కాంగ్రెస్ పార్టీలో అత్యున్నతమైన సీడబ్ల్యూసీలో వారిని నియమించి తగిన గుర్తిపు ఇవ్వటం చాల సంతోషం అని అన్నారు. వారి సలహాలు సూచనలతో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్స్ పార్టీ బలోపేతం అవుతుందని అని డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆశాభావం వ్యక్తం చేసారు..ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్ పార్టీ నాయకులు మాజీ పంచాయతీ మెంబర్లు రాగాల రాము,పోతురాజు థామస్ పాల్,యలమంచిలి కోటేశ్వరరావు, రామ్మోహన్, బాణావత్ కిషోర్, స్థానిక నాయకులు వున్నారు.

## ఎస్ఐ జాబ్‌కు ఎంపికైన గిరిధర్‌కు ఘన సన్మానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు లోకల్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎస్ఐగా ఎంపిక అయిన సైకం గిరిధర్‌ను దుసాలువా, పూలమొక్కతో ఘనంగా సత్కరించారు. గురువారం చైల్డ్‌హుడ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఇటివల ఎస్.ఐ పరీక్షలలో ఉతీర్ణత సాధించి సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి ఎంపిక అయిన అవనిగడ్డ పంచాయితీలో పైప్‌లైన్ ఫిట్టర్‌గా కాంట్రాక్టర్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సైకం శ్రీనివాసరావు కుమారుడు గిరిధర్ బాబు 2017 బిటెక్ పూర్తి అయిన తరువాత 2018 లో ఫైర్ మ్యాన్‌గా సెలక్ట్ అయ్యాడు. 2020 నుండి విజయవాడ ఫైర్ స్టేషన్‌లో ఫైర్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న గిరిధర్ బాబు 2023లో సబ్‌ఇన్‌స్పెక్టర్ నోటిఫికేషన్ విడుదల కావడంతో ప్రయత్నించిన గిరిధర్ బాబు సబ్ ఇన్‌స్పెక్టర్ ( సివిల్)గా సెలక్ట్ అవ్వడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిధర్ బాబును దుసాలువా, పూల మొక్కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ దివి లీలా కృష్ణ, జాయింట్ సెక్రటరీ అల్లపర్తి గోపాలకృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులు మోపిదేవి శ్రీనివాసరావు, అన్నపరెడ్డి కృష్ణ, బండె శ్రీను, సింహాద్రి సూరి బాబు, కన్నా, శ్రీనివాసరావు పలువురు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## దైవిక గుర్తింపు కలిగి ఉండాలి : డాక్టర్ ముల్లర్



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** పాత బైపాస్ రోడ్‌లో కల షాలేము ప్రార్థనా మందిరంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నందిగామ మండల కార్య వర్గ సమావేశం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు హనోకు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చే



సిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ మాట్లాడుతూ పాస్టర్ లందరూ గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని, బైబిల్ వేదాంత విద్యను కచ్చితంగా కలిగి ఉండాలని, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కలిగి ఉండాలని సూచించారు. అనంతరం సభ్యులకు గుర్తింపు కార్డులను నియామక పత్రాలను అందించారు. చందాపురం, కేతవీరునిపాడు, అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్ళపాడు, అంబారుపేట, ఐతవరం, కొండూరు, రుద్రవరం తదితర గ్రామాల్లో సువార్త సభలు ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో నందిగామ మండల అధ్యక్షులు జకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మధు బాబు, ఒలీవల కొండ, రాజారావు, జగదీష్,రాబర్ట్, మత్తయ్య, శేఖర్ బాబు, రాంబాబు, మనేష్షే, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో దేవాలయాల శుభ్రత



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** పట్టణ భార తీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రవ్యాప్తంగా అయోధ్య బాల రామ పున ప్రాణ ప్రతిష్ట సందర్భముగా దేవాలయాలన్నీ స్వచ్ఛభారత్ నిర్వహించాలని ప్రధానమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంది గామ అతి పురాతనమైన శ్రీ బూనీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవ స్థానములో స్వచ్ఛభారత్ నిర్వహించి దేవాలయాన్ని శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. మాట్లాడుతూ గతం లో రోడ్లు. నదులులో స్వచ్ఛభారత్ నిర్వహించే వారిని మొట్టమొదటిసారిగా భారతదేశ వ్యాప్తంగా దేవాలయాలు శుభ్రపరచడం అనేది చాలా ఆనందక రంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు, తులసి కృష్ణ, వందేమాతరం అశోకు. మునగంటి కామేశ్వ రరావు, మాలెపు శ్రీనివాసరావు, ఊటుకూరు సత్యనారాయణ, మొక్కపాటి నరసింహారావు, మారం వెంకటేశ్వరరావు, కేతేపల్లి ప్రసాదు దేవత వెంకటే శ్వరరావు, స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# గండేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం







**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** గండేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి పేదవాడు, సామాన్యుడు ఆత్మగౌరవంతో నిలబడాలన్న భరోసాతో జీవించాలన్న జగనన్నే మరోసారి ముఖ్యమంత్రి కావాలి అని అన్నారు. ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను ఎమ్మెల్యే ప్రజలకు అందజేశారు.ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు విశ్వసనీయత లేని వ్యక్తి అని అధికారం కోసం 100 రకాల హామీలు ఇచ్చి అధికారం రాగానే ప్రజలను మోసం చేసేందుకు 1000 రకాల కుట్రలు చేస్తాడని దుయ్యబట్టారు. ప్రజలకు మంచి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల లబ్ధి (డబ్బు) జమ అయ్యేలా చేశారన్నారు. తద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపేలా పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉండి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల నిరసన ప్రదర్శన



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె 38వ రోజు నందిగామలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్నటువంటి టెంటు శిబిరం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్ మీదుగా నందిగామ ఐసిడిఎస్ ఆఫీసు వద్దకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం నందిగామ ఐసిడిఎస్ ఆఫీస్ వద్ద ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సోకాస్ నోటీసులకు సమాధానాలు రాస్తూ అధికారులకు ఇవ్వటం కోసం రావడం జరిగింది. సోకాజ్ నోటీసులు వెంటనే తీసుకోలేదు అధికారులు వివిధ కారణాలు చెబుతూ రెండు గంటలపాటు తీసుకోకుండా ఉండటం జరిగింది అనంతరం పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో కాదు నోటీసులు తీసుకుంటామని చెప్పేసి చెప్పారు. మేము ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ముందు 38 రోజుల నుండి అంగన్వాడీలు సన్న చేస్తామన్నారు వారి సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం సోకాజ్ నోటీసులు ఎస్మా చట్టాలు తీసే రావటం సరైన పద్ధతి కాదు మార్చే ఏప్రిల్‌లో జరిగే ఎన్నికల్లో మీకు అంగన్వాడీలు ఓట్లు వద్దని చెప్పేసి ఈ సందర్భంగా మేము రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తా ఉన్నాం తక్షణమే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకట్రావమ్మ, మహాలక్ష్మి,వేణు, లక్ష్మీ, పిచ్చిమ్మ, సుజాత, వాసవి, పుల్లమ్మ, ఖాచ్యయిని, పార్వతి, ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం కర్రి వెంకటేశ్వరరావు జి గోపి నాయక్ హస్సన్ తదితరులు పాల్గొన్నారు.

## బెజవాడ నడిబొడ్డున మహామేధావి విగ్రహావిష్కరణ



**జి కొండూరు మేజర్ న్యూస్ :** దేశమంతా గర్వించేలా లోకమంతా కనిపించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బెజవాడ నడిబొడ్డున రూ.400 కోట్ల వ్యయంతో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవ పోస్టర్లను విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 19న అనగా రేపు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమత సంకల్ప సభను నిర్వహించనున్నట్లు, అనంతరం 6 గంటల నుంచి 8 గంటల వరకు విజయవాడ స్వరాజ్యమైదానంలో 'సామాజిక న్యాయ మహా శిల్పం' పేరుతో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ అంబేద్కర్ అత్యంత ఎత్తైన విగ్రహాన్ని సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించి జాతికి అంకితం చేయనున్నారు. విగ్రహావిష్కరణతో పాటు అంబేద్కర్ స్మృతివనం ప్రారంభం ఉంటుంది. ఇందులో అంబేద్కర్ ఫోటో గ్యాలరీ, జీవిత విశేషాలు, శిల్పాలుంటాయి. ఓ కన్వెన్షన్ హాల్, ఫుడ్ కోర్టులు ఉంటాయి. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌గా ఈ విగ్రహం ప్రాచుర్యంలో రానుంది. అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా పెడస్టల్ ఎత్తు 85 అడుగులుంటుంది. అంటే మొత్తం 210 అడుగుల ఎత్తులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఠీవిగా నిలబడనుంది. 18.81 ఎకరాల్లో ఈ స్మృతివనం ఏర్పాటైంది. ఈ విగ్రహం ప్రపంచంలోనే అతి పెద్దదైన అంబేద్కర్ విగ్రహం కాగా దేశంలోని అతి పెద్ద విగ్రహాల్లో మూడవది. ఈ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. రాజ్యాగ హక్కులకై నిలిచి అందరూ అంబేద్కర్ మార్గంలో నడుద్దామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కోరారు.



## ఇంచార్జ్ డీఈవోగా తహెర సుల్తానా

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారిణిగా తహెర సుల్తానాను నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన ఆమె నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలంయలో కలెక్టర్ ఎస్. ఢిల్లీరావును మర్యాద పూర్వకంగా కలిశారు. కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తహెర సుల్తానాకు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారిణిగా అదనపు బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ప్రస్తుతం విద్యాశాఖ అధికారిణిగా విధులు నిర్వర్తిస్తున్న సీవీ రేణుక సెలవులో ఉన్న కారణంగా తహెర సుల్తానాకు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారిణిగా అదనపు బాధ్యతలను అప్పగించడం జరిగింది. పాఠశాలలో విద్య ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఫలితాలలో అగ్రగామిగా నిలిపేలా కృషి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తహెర సుల్తానాకు సూచించారు.

# ప్రతి పేదవాడి గుండె చప్పుడు అన్న ఎన్.టి.ఆర్



పెదకాకాని మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగువారి ఆత్మగౌరవ శిఖరం అన్న నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమం పెదకాకాని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి గ్రామ కూడళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలుచోట్ల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాటాల్డుతూ ప్రతి పేదవానికి కూడు,గుడ్డ,గూడు,నీడ అందరికీ కల్పించాలని మహోన్నత సంకల్పంతో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు బడుగు బలహీన వర్గాలకు మరియు అన్ని సామాజిక వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందని అన్నారు రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వైసిపి అరాచక పాలన అంతం చేసి రామరాజ్యాన్ని స్థాపించాల్సిన అవసరం వచ్చిందన్నారు తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగించాలంటే తిరిగి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలన్నారు ఎన్టీ రామారావు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురలీకృష్ణ మండల పార్టీ కార్యదర్శి శ్రీనివాసరావు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు గ్రామ తెలుగు దేశం పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఇంచార్జ్ షేక్ అబ్దుల్ అజీజ్ మండల మైనార్టీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు షేక్ బాషా మైనార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సిలార్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివాలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ బిసి రాష్ట్ర నాయకులు దర్శి భాస్కరరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మలినేని రుక్మిణి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బోయపాటి రమణ గుంటూరు మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు బీసీ నాయకులు ఉప్పాల లక్ష్మయ్య కాజా అంకమ్మరావు కోసూరు పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ రేఖా ప్రసాద్ రాము ఎస్సీ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు ఆత్మకూరు వెంకటేశ్వర్లు చిట్టిబాబు నెంబర్ బాబు మరియు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మండల టిడిపి అధ్యక్షుడు దనేకుల



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సృష్టికర్త నందమూరి తారక రామారావు విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు నివాళులర్పించారు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా నేలపాడు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను సమాదృష్టితో చూడటమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన మహనీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు అదేవిధంగా సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేరాలని లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



పొన్నూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో పాలకేంద్రం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గురువారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి పేదవానికి కూడు,గుడ్డ, గూడు,నీడ అందరికీ కల్పించాలని ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్ని బడుగు బలహీన వర్గాలకు, అన్ని సామాజిక వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఫ్లోర్ లీడర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, మాజీ కౌన్సిలర్లు తానికొండ లక్ష్మీనారాయణ, యరసాని శ్రీరామ్మూర్తి, మహమ్మద్ గౌస్, బాజీ సాహెబ్, ఆరె వరప్రసాదరావు, చెన్నుపాటి భాస్కర్, పఠాన్ ఫైజుల్లా ఖాన్, కరిముల్లా బాజీ, ఇస్మాయిల్, శోభరాజ్, గోవతోటి రాంబాబు, నన్నపనేని బాలకృష్ణ, కత్తుల రవి కిరణ్, బాజీ, విజయ్, సన్నీ, సింహాద్రి రాము, శ్రీనివాసరావు, బాజీ, వీరయ్య చిలక రవి, మధు, అనిత్ చౌదరి, వేణు, సాయిబాబు, మున్నంగి సుబ్బారెడ్డి, తమనం రవి వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఫ్లెక్సీ చించివేత పై పోలీసులకు ఫిర్యాదు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ముట్లూరు గ్రామంలో వట్టిచెరుకురు మండల పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చించి వేసిన సంఘటనపై గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు పత్తి భవనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొందరు యువకులు మత్తు పదార్థాలు సేవించి ఈ దారుణ సంఘటనకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించాలన్నారు. ఫ్లెక్సీ చించివేత అంశంలో కొందరు ప్రమేయం ఉందని, వారిని విచారణలో నిగ్గు తేల్చాలని భవనారాయణ సందర్భంగా పోలీసులను కోరారు.

# దుగ్గిరాలలో ఘనంగా మహానేత ఎన్టిఆర్ 28వ వర్ధంతి వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దేశం పార్టీ సృష్టికర్త దివంగత మహానేత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జంపాల కాంప్లెక్స్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు. వేసి నివాళులర్పించారు. తదుపరి శివాలయం సెంటర్, జండా చెట్టు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు. వేసి నివాళులర్పించారు. తదనంతరం రైలుపేట చేరుకుని బోసు బొమ్మ సెం టర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి గజమా.లలు వేసి పలువురు నివాళులర్పించారు. అనం తరం పంచాయతీ కాంప్లెక్స్ దుకాణాల వద్ద ఎన్టీఆర్ విగ్రహంనకు మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా రాష్ట్ర వాణి జ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత వరకు మరవలేని మర్చిపోలేని సాటిలేని మహా నేత ఎన్టీఆర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కు రాజకీయ చైతన్యం కలుగజేసిన గొప్ప వ్యక్తిగా ఎన్ టి ఆర్ నీ కొనియాడారు .1983 నుంచి తెలుగుదేశం పార్టీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు .ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్టీఆర్ వర్ధంతి నీ పరిష్కరించి ఎన్ టి ఆర్ విగ్రహాల వద్ద ఆయ నకు ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం పెద్ద ఎత్తున పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంపాల సుబ్బారావు ,చింతమనేని కొండయ్య ,సయ్యద్ కరీముల్లా షేక్ బాషా, చింతమనేని మహేష్ ,ఎద్దు ప్రసాద్ ,జంపాల పద్మజ, మంగూ నాయక్ తాడిపోయిన శివశంకర్ నాయుడు బాబురావు నిమ్మగడ్డ నాని, మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగు జాతి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రంలో రాజకీయ చైతన్యం తెచ్చి, అన్ని వర్గాల ప్రజలు ఆదరించిన ఘనత ఎన్టీఆర్కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో నిరసన తెలిపిన ఆయాలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 38వ రోజుకు చేరుకుంది .ఆయాలు అంగన్వాడీ కార్యకర్తల కుసంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ మని అప్పారావు సిఐటియు ఉపాధ్యక్షులు జెట్టి బాలరాజు ,సిహెచ్ పోతురాజులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణతో నిరసన తెలియజేయారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జయ, వెంకటేశ్వరమ్మ, రిజ్వాన నాగమణి ,సరస్వతి ,సుజాత ,మీనా, అన్నపూర్ణ ,విజయలక్ష్మి సునీత, కమల, సరోజినీ, లక్ష్మి కొండమ్మ శివపార్వతి ,సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ సిసి కెండెట్స్ అన్ని రంగాల్లో ముందుండాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: 10వ ఆంధ్ర బాలికల బెటాలియన్ వారి 8వ సామూహిక వార్షిక శిక్షణా శిబిరంలో గురువారం పలు రకాల పోటీలు నిర్వహించారు. ఈరోజు షార్ట్ రేంజ్ పేరేచర్లలో రైఫుల్ షూటింగ్ నిర్వహించారు. క్యాంప్ కమాండెంట్ ఎస్వీఎస్ సుదర్శన్ మాట్లాడుతూ ఎన్ సిసి కెండెట్స్ అన్ని రంగాల్లో ముందుండాలని, దేశ ప్రగతిలో తమ వంతు పాత్ర కూడా పెంపొందించుకోవాలని సూచించారు. యోగ ద్వారా మానసిక ఒత్తిడిని జయించడం ఎలా అనే అంశంపై అవగాహన ఇవ్వడంతోపాటు, యోగా క్లాసులు నిర్వహించారు. మానసిక ధైర్యం పెంపొందించడం కోసం వివిధ ఆటల్లో పోటీలు నిర్వహించడం జరిగింది. భారతదేశ సైన్యం మరియు ఇతర దళాల్లో ప్రవేశం ఎలా పొందాలో దానిపై అవగాహన కల్పిస్తూ క్లాసులు నిర్వహించడం జరిగింది. సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఫర్ ఉమెన్స్ చైర్మన్ కె వి కె రావు మాట్లాడుతూ క్యాడెట్లు తమ తమ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలని దేశ ప్రగతిలో భాగస్వామ్యం అవ్వాలని ఆశా భావం వ్యక్తం చేశారు. క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్ వి ఎస్ సుదర్శన్, డిప్యూటీ క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సత్యనారాయణ, క్యాంప్ సుబేదార్ మేజర్ సుబేదార్ పాణ్యం రఫీ, క్యాంపు శిక్షణ ఇంచార్జ్ నాయబ్ సుబేదార్ ఖాజావలి షేక్, క్యాంప్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ నాయబ్ సుబేదార్ దిల్బాగ్ సింగ్, నాయక్ సుబేదార్ గురువీందర్ సింగ్, బిహెచ్ఎం రమేష్ యాదవ్, క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ సూపర్డెంట్ రాజశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జోరుగా.. హుషారుగా మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలు




మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలు జోరుగా.. హుషారుగా కొనసాగుతున్నాయి. 10వ రోజు అయిన గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో ఎన్.సి యూత్ (దుగ్గిరాల) వర్సెస్ థండర్స్ స్క్వాడ్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఎన్.సి యూత్ విజయం సాధించింది. అన్ స్టాపబుల్ వర్సెస్ యువగళం బాయ్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో అన్ స్టాపబుల్ జట్టు గెలుపొందింది. బాప్టిస్ట్ క్రికెట్ యూత్ వర్సెస్ సీకే వారియర్స్ మధ్య జరిగిన మాచ్ఛ్ లో సీకే వార్సియర్స్ జట్టు, రైజింగ్ స్టార్స్ వర్సెస్ స్పార్టాన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో స్పార్టాన్స్ జట్టు, ఫ్యాక్టరీ సీసీ వర్సెస్ సూపర్ సిక్స్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఫ్యాక్టరీ సీసీ జట్టు, కొప్పరావూరు కాలనీ వర్సెస్ ఫ్రెండ్స్ యూత్(నూతక్కి) మధ్య జరిగిన మ్యాచ్ లో కొప్పరావూరు కాలనీ జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మరియు మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి రూ. లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతి రూ. 50 వేలను యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## తెలుగుజాతి కీర్తిని దశ దిశలా వ్యాప్తి చేసిన ఎన్టీఆర్



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,స్వర్గీయ నందమూరి తారకరామా రావు 28వ వర్ధంతి సందర్భంగా బృందావన్ గార్డెన్స్ పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ కార్యాలయం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి నివా ళులు అర్పించిన టీడీపీ నాయకులూ అభిమానులు ఈ కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ అధ్య క్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ నసీర్ అహ్మద్ , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ కోవెలమూడి రవీంద్ర, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ అనంతమైన ప్రజాభిమానం, అనితర సాధ్యమైన విజయాలు ఎన్టీఆర్ కృషికి, పట్టుదలకు తార్కాణాలు. తెలుగువారి కీర్తి బావుటాను ఎగుర వేసిన యుగపురుషుడు అని కొనియాడారు, ఈ సందర్భంగా కోవెలమూడి నాని మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం, అని తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచె ప్పిన మహనీయుడు ఎన్టీఆర్ సంక్షేమం అభివృద్ధి, మరియు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిం చారు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వలనే రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎన్టీఅర్ నడచిన మార్గం స్ఫూర్తి దాయకమని ఆయన చూపిన మార్గంలో టీడీపీ కార్యకర్తలు నడవాలని సూచించారు.ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు మానవ సుబ్బారావు, మానం పద్మశ్రీ, ముప్పా భారతి వరప్రసాద్, sk బాబు, బండ్ల కోటీ స్వవీ రరావు, రావిపాటి సాయి కృష్ణ,చిట్టిబాబు ,సుఖ వాసి శ్రీనివాస్, షబ్బీర్, ఫిరోజ్ ముజీబ్, హనుమంతరావు, నజీర్, పోపూరి నరేంద్ర, డి ఎస్ ఆర్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ మహాశిల్పం ఆవిష్కరణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రపంచం గర్వించదగ్గ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడే కాక సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు తన జీవిత చరమాంకం వరకు కృషి చేసిన అందరి వాడని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. దేశంలో వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయం టే అందుకు రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ కారణ మని ఆయన కొనియాడారు. న్యాయ, కార్యనిర్వా హక, శాసన వ్యవస్థలు సజావుగా నడుస్తున్నాయం టే ఆయన రాసిన రాజ్యాంగమే అందుకు ప్రధాన కారణమని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్, భావితరాలలో సైతం ఆ స్ఫూర్తిని నింపేలా దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టి గొప్ప చరిత్ర సృష్టించా రని లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. విజయవాడ నడిబొడ్డున 400 కోట్ల ఖర్చుతో దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పాన్ని (స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్) శుక్రవారం సీఎం వైయస్ జగన్ ఆవిష్కరించనున్న నేపథ్యం లో గురువారం గుంటూరు లాడ్జి సెంట ర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, అంతరాలు లేని అందమైన సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ నాడు ఎటువంటి కృషి చేశారో... నేడు అదే రీతిలో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముం దుకు సాగుతున్నట్లు చెప్పారు. తన తండ్రి, దివం గత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి లానే జగన్ కూడా అంబేద్కర్ సిద్ధాంతాల నుండి స్ఫూర్తి పొంది తనదైన శైలిలో పాలన కొనసాగి స్తున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో దళిత, బడుగు, బల హీన వర్గాలతో పాటు అగ్రవర్ణాలలోని పేదల అభివృద్ధికి వైయస్ జగన్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. పేదల పట్ల ఆయనకు ఉన్న మమకారం.. వారిని పైకి తీసుకురావాలన్న ఆకాంక్షతో అంబేద్కర్ ఆశ యాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నవరత్నాలు వంటి అనేక సంక్షేమ పథకాల కార్యక్రమాలు రూపొందించి ఎటువంటి వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో విజయవాడలో ఏర్పాటు చేసిన దేశంలోనే అతి ఎత్తైన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చరిత్రలో ఎప్పటికీ గొప్పగా నిలిచిపోతుందని లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని ఘనంగా నిలబెట్టేలా 81 అడుగుల వేదిక..125 అడుగుల మహా శిల్పం.. మొత్తం 206 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన వివరించారు. సమ సమాజ సద్భావనకు ప్రతీకగా.. రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయంగా.. నిలిచిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం ఎలాగైతే సమ సమాజం అన్న భావనను ముందుకు తీసుకెళ్తున్నారో.. అదే విధంగా భావితరాలు సైతం ఆయన ఆశయాలకు ఆకర్షితులయ్యేందుకు ఈ విగ్రహం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అందరికీ ఆమోదయోగ్యమైన అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అనుసరించే అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద ఎత్తున ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, పెద్ద సంఖ్యలో దళిత ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన ఎన్టీఆర్ - మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నట సార్వభౌమ స్వర్గీయ శ్రీ అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలో ఇంచార్జ్ నసీర్ మొహమ్మద్ గారి నాయకత్వం లో 20 వేలమంది కి అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేయటం జరిగిం ది నియోజకవర్గంలోని క్లస్టర్ పరిధిలో వార్డ్ ప్రెసి డెంట్లు టీడీపీ నాయకులు ఒక్కటిగా కలిసి మంగళ దాస్ నగర్, అరుంధతి నగర్, ఆర్టిసి కాలనీ, నెహ్రూ నగర్ ఫస్ట్ లైన్ , ప్రకాష్ నగర్, శారదా కాలనీ, భగత్ సింగ్ నగర్ సెంటర్ , లాలాపేట తూనుగుంట్ల వారి వీధి, ఆనందపేట మెయిన్ రోడ్, పాత గుంటూరు యాదవుల గాంధీ బొమ్మ సెంటర్, ఐ పి డి కాలనీ 15వ లైన్ , డీఎస్ నగర్, చాకలి గుంట ఎన్టీఆర్సర్కిల్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ గారి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన గుంటూరు తూర్పు నియోజక వర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్య క్రమానికి ఆహ్వానం మేరకు పెద్ద ఎత్తున ఎన్టీఆర్ గారి అభిమానులు, మేధావులు, సామాన్య ప్రజలు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన అన్న నందమూరి తారక రామారావు గారు ఈరోజు ప్రతి ఒక్క తెలుగు వాడి గుండెల్లో నిలిచిపోతారని ప్రతి పేదవాడికి పక్క గృహం ఉండేలా నివాసాలను ఏర్పాటు చేయడం, మహిళలకు ఆస్తి హక్కును కల్పించడం, 2 రూ లకు రేషన్ బియ్యం ని అందించడం వంటి సంక్షేమ పథకాలను అందించి ప్రతి పేద మధ్యత రగతి వారికి అండగా నిలబడ్డారని సినీ రంగంలో ఒక చరిత్రను లెక్కించారని నిరంతరం ప్రజాసేవలో ఉన్న ఎన్టీఆర్ గారికి ఈరోజు అందరం గర్వంగా ఆయనకు ఘన నివాళులు అర్పించా లని గుంటూరు తూర్పు నియోజకవ ర్గంలో ఎన్టీఆర్ గారి వర్ధంతి సందర్భం గా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన నారా చంద్రబాబు నాయుడు ని మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని గాడిలో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేసారూ ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పోతురాజు భారతి, అన్వర్, చిలక వెంకటేశ్వర్లు, జబి ఖాన్ ,బద్రి, ముకుంద రావు, గుడిపల్లి వాణి, సౌపాటి రత్నం, అర్వపల్లి శ్రీను, షేక్ వహీద్, మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ ప్రదాత ఎన్టీఆర్ – దామినేని



తుళ్లూరు మేజర్ న్యూస్ : సంక్షేమ ప్రదాత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా తుళ్లూరు లోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ ఆలూరు గోపాలరావు దామినేని శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు తెలుగు యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పాలనకు ఆరాధ్యుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాస రావు అన్నారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు ఆధ్వర్యం లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీని వాసరావు మాట్లాడుతూ.. పేదవారికి రేషన్ చేరుతుందంటే అది ఎన్టీఆర్ పుణ్యమేన న్నారు. రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీ యమని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం మరింత ముందుకు వె ళుతుందని తెలిపా రు. అదేవిధంగా అమరావతి అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపుని చ్చారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయ కులు మూల్పూరి నరేష్ పువ్వాడ గణేష్ కొమ్మినేని నాని గడ్డం వెంకటేశ్వరరావు గోరిజాల నమో నారాయణ అంకం సువర్ణ కమల తదితరులు పాల్గొన్నారు వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు... ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించు కొని రాజధాని అమరావతి లోని ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు మందడం లోని వాకచర్ల వీరాంజనే యులు ఆలూరి సుబ్బారావు సుబ్బారావు ఎరమనేని బూసియ్య ఎర్రమనేని నాగమల్లేశ్వరి మాదల ఫణీంద్ర కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించా రు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అదేవిధంగా పేదపరిమి రాయపూడిఉద్దం డరాయునిపాలెం అయినవోలు దొండపాడు బోరుపాలెం హరిచంద్రపురం వడ్డమాను నెక్కల్లు గ్రామాల్లో ఎన్టీఆర్ పాలనలో పేదల సంక్షేమం అభివృద్ధి సామాజిక దృక్పథం తో ఆయన చేసిన పాలన నాయకులు స్తుతించారు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

# గింజుపల్లి శివప్రసాద్‌కు సత్కారం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం ప్రాంగణం అన్నమయ్య కళావేదిక పై కె.ఆర్.కె. ఈవెంట్స్ ఆధ్వర్యంలో యన్.టి.ఆర్. కళాపరిషత్ నిర్వహణలో 19వ నాటకోత్సవాల సందర్భంగా రెండవరోజు గురువారం క్రీడాకారుడు గింజుపల్లి శివప్రసాద్‌కు సత్కార సభ జరిగింది. సభకు సంస్థ ఉపాధ్యక్షుడు వేములపల్లి విఠల్ అధ్యక్షత వహించారు, అతిథులుగా సంస్థ అధ్యక్షుడు గంటా పున్నారావు, రాజకీయ విశ్లేషకులు అడుసుమల్లి శ్రీనివాసరావు, అప్పసాని రాజేష్, చలనచిత్ర నిర్మాత ముప్పా అంకమ్మరావు, ఆలయ కమిటి అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, సంస్థ కార్యదర్శి రామకృష్ణప్రసాద్ కాట్రగడ్డ తదితరులు పాల్గొని గింజుపల్లి శివప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం పొట్టిశ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారిచే పెద్ది రామారావు రచనకు కోట్ల హనుమంతరావు దర్శకత్వం వహించిన తెలుగు వైభవం నాటిక ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇందులో జె. సురేందర్, ఏరువా మోహన్, రాజు బండే, ప్రవీణ్ సర్కార్, వంశీకృష్ణ, ఉదయ్, హరింద్ర, యుగంధర్, వెంకట రమణ, యస్.ఎమ్. భాషా లు నటించారు. కీబోర్డుపై ఎ. చంద్రమోహన్, డప్పుపై కె. సుధాకర్‌లు వాయిద్య సహకారం అందించారు.

# అభివృద్ధి సంక్షేమం జగన్ కు రెండు కళ్ళు

పెదకాకాని మేజర్ న్యూస్ : అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి రాష్ట్ర సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నా రు గురువారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు అగతవరపాడు గ్రామాలలో రెండు కోట్ల 30 లక్షలతో నిర్మించినపలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పొన్నూరు శాసనస భ్యులు శ్రీ కిలారి వెంకట రోశయ్య నిర్వహించారు తక్కెళ్ళపాడు గ్రామంలో . సచివాలయం-1 43 .60 . సచివాలయం-2 43 .60 . హెల్త్ సెంటర్ సుమారు 20 .80 రైతు భరోసా కేంద్రం 23 .94. కమ్యూనిటీ హాల్ భవనం 20 లక్షలతో నిర్మించిన భవనాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు ఆగతవరప్పాడు గ్రామం నందు సచివాలయం 43 .60 35 లక్షలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్డు సిసి డ్రైన్స్ లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ



ప్రజాధనాన్ని ప్రజా సంక్షేమం గ్రామ అభివృద్ధిలకు చేరవేస్తూ అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కి దక్కుతుందన్నారు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సైతం చిత్తశుద్ధితో పరిష్కరిస్తూ విద్య వైద్యం ఆరోగ్యం వ్యవసాయం వంటి రంగాలలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు అందులో భాగంగా గ్రామ గ్రామాన సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించడం జరిగిందని అన్నారు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువచేసి వారి మన్ననలు పొందుతు న్నారని అన్నారు 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన విద్య వైద్య ఆరోగ్య వ్యవసాయ రంగాలలో చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధిని కూడా చేయలేని ప్రతిపక్షం నేడు అన్ని ఉచితాలు ఇస్తామని ప్రకటిస్తూ ప్రజల ను మోసం చేయడానికి రకరకాల వేషాలు వేస్తుందని ప్రజలు అన్ని విష యాలు గమనిస్తున్నారని అన్నారు కార్యక్రమంలో జడ్పిటిసి గోళ్ళ జ్యోతి మండల పరిషత్ అధ్యక్షులు తుళ్ళిమిలి శ్రీని వాసరావు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ పొన్నూరు వ్యవ సాయ మార్కెట్ డైరెక్టర్ బందెల ఉదయ శంకర్ వైకాపా నాయకులు ఆలపాటి రాఘవ సుంకర కృష్ణారెడ్డి అంజిబాబు తక్కలపాడు పంచాయతీ వార్డు నెంబర్ వైకాపా మైనార్టీ నాయకులు షేక్ ఖాసిం సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# కోడి పందెం రాయుళ్లు అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు ఓబులనాయుడు పాలెం కొండ ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తున్న 10 మందిని గురువారం ఉదయం నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లపాడు సిఐ రాంబాబు ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం 3-4 గంటల మధ్యలో దాడులు చేశారు. వారి నుంచి ఒక కోడిని స్వాధీనం చేసుకున్నారు. గత కొంతకాలంగా గ్రామానికి చెందిన నేత ఆధ్వర్యంలో తెల్లవారుజామున కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ లకు సమాచారం రావటంతో రహస్యంగా ఈ దాడులు చేసినట్లు సమాచారం.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్



తాడికొండ మేజర్ న్యూస్ : నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి కన్వీనర్ ధూళిపాళ్ల యేసు బాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గులక వరపు నరేష్, త్రిపురనేని మల్లేశ్వరరావు, నియోజక ొవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ పర్వేజ్, కాశం శెట్టి పున్నారావు, బండ్లమూడి లింగయ్య చౌదరి, షేక్ రఫీ ,మస్తాన్వలి ,జాన్ సైదా ,నూతక్కి శంకరి ,యోహాను ,పరిసపోగు లాజరు ,బెజ్జం కిరణ్ ,రెడ్డి వెంకటరావు, ఈద రవి ,చల్లంగుండ్ల కృష్ణ, మస్తాన్ ,ధనేకుల నాగేశ్వరరావు ,జొన్నలగడ్డ చిన్న ,నీరుకొండ పెద్దబ్బాయి ,త్రిపురనేని అప్పారావు, పెద్ది కోటేశ్వరరావు ,పెద్ది తిరుపతి రావు ,కంతేటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెదవడ్లపూడిలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి



మంగళగిరి, మేజర్ న్యూస్ : టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28 వర్ధంతి కార్యక్రమం గురువారం పెదవడ్లపూడి లో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, గుడిమెట్ల మరియదాస్, కటారి సాంబయ్య, అన్నే చంద్రశేఖర్, కొడవలి ఆనంద్,యోమినేని సుధాకర్, ఎండీ కరిముల్లా, జాలాది సందీప్, మినుగుల వెంకటేష్, సారంగపాణి,బుర్ర ధనరాజ్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యేళ్ళ శంకర్రావు,బొర్రా శ్రీకాంత్,నరేంద్ర, శృంగారపాటి రాజశేఖర్ , గడ్డిపాటి సాంబశివరావు,గుర్రం భాగ్యరాజు, భావన సాంబశివరావు,షేక్ జాన్ బాబు,జవ్వాది ఆంజనేయులు, కట్టా దుర్గారావు, పందిపాటి ఏసు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన లోకేష్

మంగళగిరి మేజర్ న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళి అర్పించారు. అనంతరం మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు నియోజకవర్గం ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## పార్సిల్ ఆఫీస్ లపై విజిలెన్స్ దాడులు...

## పురుగు మందులు, బయో స్టిమ్యులెంట్స్ స్వాధీనం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: పురుగు మందులు మరియు బయో స్టిమ్లెంట్స్ వివిధ పార్శిల్ కంపెనీల వాహనముల ద్వారా గుంటూరు కు తెప్పించి, లైసెన్స్ లేకుండా అక్రమంగా అమ్ముచున్నారని రాబడిన సమాచారము పై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు అండ్ ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి కె.ఈశ్వరరావు ఆద్వర్యములో గురువారం విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు, స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి గుంటూరు నగరంలోని ట్రాన్స్ పోర్ట్ పార్శిల్ ఆఫీసులలో తనిఖీలు నిర్వహించినారు. ఏ.ఎన్ఏ.ల్ పార్సెల్ ఆఫీస్ లో ప్రసిద్ధ సింజెంట ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన, 'సిమ్ము డిస్' పురుగు మందు 125 లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. శివ కృష్ణ అనే వ్యక్తి తెలంగాణ లో తక్కువ ధరకు కొని ఏ.ఎన్.ఎల్ పార్సెల్ ద్వారా ఎటువంటి బిల్లులు లేకుండా, వినుకొండ కు సరఫరా చేస్తున్నట్లు కనుగొన్నారు . 125 లీటర్ల పురుగులమందు విలువ రు.3,32,375 లు ఉంటుందని అంచనా వేశారు. సంఘటనపై పోలీసులు 6-%ూ% కేసు నమోదు చేశారు. సింధూ పార్సెల్ ఆఫీసు లో వ్యవసాయ శాఖ వారి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన బయో ఉత్పత్తులు "గ్లోబస్" అనే బయో స్టిములెంట్ 210 లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2 లక్షల ఉంటుందని గుర్తించి, అమ్మకాలు నిలుపుదల చేశారు. తనిఖీలలో విజిలెన్స్ %�od% ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి రమణ కుమార్,, ఇన్స్పెక్టర్లు శ్రీహరి రావు, శీలం శ్రీనివాసులు రెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి మరియు ఇతర సిబ్బంది పాల్గొనినారు.

## నేడు గుంటూరులో ట్రాఫిక్ మళ్లింపు: ఎస్పీ




గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: నేడు విజయవాడ పట్టణంలో జరిగే సామాజిక న్యాయ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా శుక్రవారం గుంటూరు పట్టణం నుండి మరియు గుంటూరు జిల్లా పరిధి లో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ గురువారం ఒక ప్రశ్నలో తెలిపారు. విజయవాడ లో ట్రాఫిక్ రద్దీని తగ్గించుటకు గుంటూరు నగరం మీదుగా విజయవాడ వెళ్ళు ట్రాఫిక్ ను బుడ%శీ%పాడు జంక్షన్ వద్ద హైవే దిగి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జ్, అవనిగడ్డ , పామూరు - గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను (ఇరువైపులా). బోయపాలెం జంక్షన్: అదే విధంగా బాపట్ల వైపు వెళ్ళు వాహనాలు ను బోయపాలెం, ప్రత్తిపాడు మీదుగా బాపట్ల వైపు వెళ్లవలెను. గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్ళు హెవీ వాహనాలు విజయవాడ లోనికి అనుమతించబడవు. కావున బోయపాలెం వద్ద సర్వీస్ రోడ్డు లోకి దించి పక్కన నిలుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్ళు వాహనాలు ను పేరేచర్ల జంక్షన్ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లవలెను. విజయవాడ వైపు అనుమతించబడవు. చిలకలూరి పేట వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్ళుటకు వచ్చే వాహనాలు చిలకలూరి పేట - గుంటూరు చుట్టుగుంట, పేరేచర్ల మీదుగా వెల్లవలెను. మంగళగిరి వైపు నుండి విజయవాడ వెళ్ళు వాహనాలు రేవేంద్ర పాడు జంక్షన్ మీదగా తెనాలి, బట్టిప్రోలు, పెనుమూడి ప్లై ఓవర్ మీదగా విజయవాడ వైపు వెళ్లవలెను. అత్యవసర వాహనాలు మరియు మీటింగ్ నిమిత్తం వెళ్ళు అన్నీ వాహనాలు ను ఏ దారి నుంచి అయినా విజయవాడ వెళ్ళుటకు అనుమతించబడునని ఎస్పీ వివరించారు. కనుక జనవరి 19 తేదీన గుంటూరు నుండి విజయవాడ పట్టణంలో నికి ఎలాంటి వాహనాలకు అనుమతులు లేవు. (సామాజిక న్యాయ విగ్రహాన్ని ఆవిష్కరణకు వచ్చే వాహనాలు తప్పు) పోలీసు వారికి సహకరించాలని గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ ఆరిఫ్ హఫీజ్ ఐపిఎస్ గారు ప్రజలకు తెలిపారు.

# నారా లోకేష్ సహకారంతో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్ : ఉపాధి కోసం ఎవరి పై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గం లోని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని, తన కాళ్ళపై తాను నిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. దుగ్గిరాల మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సర్టిఫికె ట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 39వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపా ధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకు న్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల జయసత్య మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నారని అన్నారు. మహిళలకు నారా లోకేష్ కల్పిస్తున్న ఉపాధి మార్గాలు వారికి ఎంతగానో దొహదపడు తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని అన్నారు. పేదలకు మేలు చేసే అన్ని పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకొని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని బాగు చేసుకోవచ్చని వ్యాఖ్యనించారు. టీడీపీ అధికారం లోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, గుంటూరు పార్లమెంటు తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి ఉన్నం ఝాన్సీ రాణి, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్టవి, నియోజవర్గ అంగన్వాడీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మపోటి శివకోటేశ్వరి, వి స్వప్న, వై శ్రీ లక్ష్మి, కె అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిని అభివృద్ధి పట్టాలెక్కిద్దాం... కలసిరండి!



మంగళగిరి, మేజర్ న్యూస్: అన్ని అవకాశాలున్నప్పటికీ కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేని మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఇందుకోసం అన్నివర్గాలు కలసి రావాలని యువనేత నారా లోకేష్ కోరారు. మంగళగిరి పరిధిలోని తటస్థ ప్రముఖులతో యు వనేత లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. గురువారం నాడు మంగళగిరికి చెందిన ప్రము ఖులు పొట్టి గిరిజ, ప్రెగడ రాజశేఖర్, తెంపల్లి రాఘవేంద్రరావుల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత మంగళగిరి 32వవార్డులో నివాసముంటున్న వైద్యదంపతులు డాక్టర్ పొట్టి గిరిజ, డాక్టర్ పొట్టి ఆదినారాయణ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను కలుసుకున్నారు. ఆదినారాయణ సోదరులు కిరాణా మర్చంట్స్ గా స్థిరపడ్డారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను లోకేష్ వాకబు చేశారు. వైద్యులుగా నిత్యం వందలాది మందికి సేవలంది స్తున్న గిరిజ, ఆదినారాయణలను అభినందించిన యువనేత... రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో వైద్యసేవలు విస్తృతం చేసేందుకు మీవంటి వారి సహకారం తీసుకుంటామని చెప్పారు. తర్వాత 14వవార్డుకు చెందిన ప్రెగడ రాజశేఖర్ ను వారి ఇంటివద్దకు వెళ్లి కలుసుకున్నారు. రాజశేఖర్ తాత ప్రగడ బాలనాగు సికె ఎడ్యుకేషనల్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యాదాతగా పేరొందారు. రాజశేఖర్ కుటుంబం మంగళగిరిలో అతిపెద్ద యార్న్ ఎక్స్పోర్టర్స్ గా చేనేత వ్యాపారరంగంలో ఉన్నారు. ఈ సందర్భంగా చేనేతలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజశేఖర్ లోకేష్ దృష్టికి తేగా, తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక తొలి ప్రాధాన్యత చేనేత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమేనని చెప్పారు. మార్కండేయ ఎడ్యుకేషన ల్ సొసైటీ కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజి మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజశేఖర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. మంగళగిరి అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. చివరిగా 25వవా ర్డుకు చెందిన తెంపల్లి రాఘవేంద్రరావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. రాఘవేంద్రరావు విజయవాడలో టివిఎల్ ఎలక్ట్రికల్ కంపెనీ అధినేత గా, దేశవ్యాప్తంగా వివిధ కంపెనీలకు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్నారు. అన్నిరకాల వనరులు, అవకాశాలున్న మంగళగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఇందుకు అన్నివ ర్గాలు కలిసి రావాలని లోకేష్ కోరారు.

# పేదలు గృహాలను సత్వరమే నిర్మించుకోవాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా మంజూరు చేసిన ఇంటి స్థలాల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ళను వేగవంతంగా నిర్మించుకొని స్వంత ఇంటికలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుండి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ ను 12.77 లక్షల మందికి రూ.4,500.19 కోట్ల బ్యాంకు రుణం అందించి అందులో ఈ దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ కింద రూ.46.90 కోట్లను బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మద్దాలి గిరిధర రావు , రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళ పథకంలో ఇళ్ళు మంజూరు చేసిన వారికి పీఎంఏవై ద్వారా రూ.1.80 లక్షలు అందించటంతో పాటు, సకాలంలో ఇళ్ళు పూర్తి చేసుకోవటానికి స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.35,000 రుణం పావలా వడ్డీకే అందించటం జరిగిందన్నారు. పావలా వడ్డీకే అందించిన రుణానికి వడ్డీని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం జమ చేయటం జరిగిందన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల్లోని 52,264 మందికి ఇంటి నిర్మాణానికి రూ 184.13 కోట్లు రుణం మంజూరు చేయటం జరిగిందన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా పొందిన రుణాలపై ఇప్పటి వరకు కట్టవల్సిన వడ్డీ రూ.1.70 కోట్లను 11,088 మంది లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో స్వంత ఇళ్ళు లేని వారు ఉండకూడదనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ళ పథకం ద్వారా ఇంటి స్థలాలు కేటాయించటంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు దశలవారీగా మంజూరు చేస్తుందన్నారు. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించటంతో పాటు, సిమెంట్, ఇనుమును రాయితీపై సరఫరా చేయటం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.35,000 రుణం పావలా వడ్డీకే అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ శంకరరావు, హౌసింగ్ శాఖ సిబ్బంది , లబ్దిదారులు పాల్గొన్నారు.

# వాడవాడల ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు అధ్వర్యంలో గురువారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని, ఖ్యాతిని పెంచిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకొని తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన జీవితం ఒక పెద్ద పాఠ్యాంశమని పేర్కొన్నారు. ముందుగా జాతీయ రహదారి పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు మన్నె సాత్విక, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మాగంటి అబ్బాయి, పట్టణ దేశం పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శి బుడ్డి సూర్యప్రకాష్, గుర్రం రామకృష్ణ. గుత్తారత్నం, ఆర్ ఎస్ ప్రసాద్, నంబూరు నాగేశ్వరావు, తాడపనేని లక్ష్మణరావు, గ్రంధి దుర్గారావు. నంబూరు దుర్గారావు, బర్రె శంకర్రావు, రొంపిచర్ల శ్యామ్, గుత్తా రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నందివాడ మండలంలో..**



**నందివాడ,మేజర్ న్యూస్:** తెలుగుదేశం వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని మండలం లోని నందివాడ తుమ్మలపల్లి, పోలుకొండ తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు,పోలుకొండ గ్రామ సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి,మాజీ సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాస రావు, నందివాడ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు

**నందిగామ పట్టణ రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో**

**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నందిగామ పట్టణ రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు.తెదేపా నేతల బృందంతో కలిసి నందిగామ పట్టణ రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పాత బైపాస్ అనాసాగరం కృష్ణుడి బొమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి అనంతరం నందిగామ గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేముప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి.కొందరి చేతుల్లోనే ఉన్న అధికారాన్ని అందరికీ చేరువ చేసిన యుగపురుషుడు తారక రాముడు నందమూరి తారక రామారావు రామారావు అన్నారు.ఆయన ఇచ్చిన స్ఫూర్తి తో ప్రజల కోసం టీడీపీ పార్టీ నిరంతరం పని చేస్తోంది.తెలుగుదేశం పార్టీ కథానాయకునిగా.. మహా నాయకునిగా వెలిగిన ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుని స్మృతికి నివాళులర్పిస్తున్నాము.రక్తదానం చేసిన పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**దివిసీమలో ..**



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో దివంగత ముఖ్యమంత్రి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన అన్న నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని వాడవాడల ఘనంగా నిర్వహించారు. గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్.టి.ఆర్. విగ్రహానికి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ గాంధీక్షేత్రంలో పూల మాలలు వేసి, ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా తెలుగువారికి ఆరాధ్య దైవంగా నీతి నిజాయితీలతో తెలుగుదేశం పార్టీని స్థాపించి,9 నెలల కాలంలోనే రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఘనత నందమూరికే దక్కిందని రాజా అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు, మత్తి శ్రీనివాసరావు,మజీ ఎం.పి.టి.సి సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మాచవరపు ఆదినారాయణ, మెండు లక్ష్మణరావు, బచ్చు రఘునాథ్, మోగావత్తు గోపి, చెన్ను గాంధీ, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, రేపల్లె మాధవరావు, కూనపరెడ్డి చంద్రశేఖర్, చెన్ను బాబూరావు కర్రా సుధాకర్, బర్మా శ్రీనులతో పాటు పెద్దఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**జి.కొండూరు సెంటర్‌లో**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన వ్యవస్థాపకులు, కలియుగ యుగపురుషులు, అన్న విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా జి.కొండూరు సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గజమాల వేసి నివాళులు అర్పించి, స్థానికులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సింగ్ నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించి టిడిపి నాయకులు**



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** పేదలకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి సందర్భంగా గురువారం సింగ్ నగర్ పైపుల రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు నివాళులర్పించి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేసినేని శివనాథ్( చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ ముందుగా నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, ఫ్రూట్స్ పంపిణీ చేసి, స్వర్గీయ నందమూరి తారక రామారావు నటుడిగా అద్భుతమైన పాత్రలు పోషించి, విశ్వ విఖ్యాత నట సార్వభముడు గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేసునేని ఫౌండేషన్ మేనేజింగ్ శివనాథ్ (చిన్ని) మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో:– టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు,దాసరి కనక రావు, పరుచూరి ప్రసాద్, ఘంటా కృష్ణమోహన్, ఆమర్నాథ్, ఉదయశ్రీ, సూర్యప్రకాష్, సురేష్, తులసి, శ్రీను, దుర్గారావు, దాసు, శ్రీనివాస్, ఉదయ్ శంకర్, లీల, నాగమణి, సరోజిని, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



**ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన చంద్రబాబు.**

**గుడివాడ, మేజర్ న్యూస్:** రా.. కదిలి రా టీడీపీ సభకు గుడివాడ వచ్చిన చంద్రబాబు సభకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్ర,జిల్లా టిడిపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

**చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులో..**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం గురువారం చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులో జరిగింది. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్కుమార్, జల్లూరి ప్రసాద్, రావి చిట్టి, తాతా ప్రదీప్, రావి రాజేశ్వరరావు, కోట సత్యనారాయణ, బావిశెట్టి కనకదుర్గ, వాసిరెడ్డి రాకేష్, మోర్ల శివ, వార్డుసభ్యులు అంబటి భువనేశ్వరరావు, షేక్ సిలార్ తదితరులు ఎన్టీఆర్ చిత్రానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వక్కలగడ్డలో ఎన్టీఆర్ చిత్రపటానికి నేతలు తాతినేని సాయి, మల్లుపెద్ది దుర్గామహేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాగోలులో ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు మేకా వెంకటేశ్వరరావు, మేకా పెద్దబ్బాయ్, వేమూరి రమేష్, వక్కలగడ్డ శివరామకృష్ణ, మల్లంపల్లి శివరామకృష్ణ, కొక్కిలిగడ్డ ఆదాం తదితరులు నివాళులు అర్పించారు.

## గుడివాడలో టీడీపీ వర్ధంతి చేసి, చంద్రబాబు పిండం పెట్టాడు...

**చంద్రబాబు పై ఫైర్ అయిన మాజీ మంత్రి కొడాలి నాని**



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడలో టిడిపి వర్ధంతి చేసి, చంద్రబాబు పిండం పెట్టాడని ఎమ్మెల్యే కొడాలి తీవ్ర విమర్శలు చేశారు. రా. కదలి రా సభలో చం ద్రబాబు వ్యాఖ్యలపై కొడా లి నాని ఫైర్ అయ్యారు. తనపై, సీఎం జగన్ పై పిచ్చి ఆరోపణలు చేసి, సొల్లు నాయుడు వెళ్ళా డన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ సీఎంలుగా వైఎస్ఆర్, జగన్ హయాంలో ఇళ్ల స్థలాలు, నీటి అవసరాలకు 6వందల ఎకరాల భూసేకరణ చేసినట్టు చెప్పారు. 14ఏళు సీఎంగా ఉన్న చంద్రబాబు పేదల కోసం ఒక్క ఎకరా సేకరించినట్లు నిరూపిస్తే రాజకీయాలను వదిలేస్తాన్ని శపథం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయను, మగాడివైతే నా సవాల్ స్వీకరించాలని చంద్రబాబుకు కొడాలి నాని ఛాలెంజ్ చేశారు. చావటానికైన సిద్ధంగా ఉన్నా చంద్రబాబు ఉడత ఊపుడికి భయపడనన్నారు. గుడివాడలో చంద్రబాబు పిచ్చి కబుర్లు ఎవ్వరూ నమ్మరని నేను గుడివాడ ముద్దు బిడ్డను అని నాని పేర్కొన్నారు.

**నాలుగు సార్లు గెలిచిన చరిత్ర నాది, మరో నాలుగేళ్లు గెలుస్తొన్నారు.**

చంద్రబాబు పార్టీని ఎన్ని సార్లు గెలిపించారని, తెలంగాణలో టీడీపీని భూస్థాపితం చేశాడన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కాళ్ళు పట్టుకున్నాడని, 5వేల కుర్చీలు వేసి, పది నియోజకవర్గాల నుండి మనుషులని రప్పించి చంద్రబాబు ఏం సాధించారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. లోకేష్ కు అడ్డు వస్తాడనే జూ ఎన్టీఆర్ పైకి, బాలయ్యను వదిలాడని పేర్కొన్నారు. లోకేష్ లాంటి కొడుకు శత్రువుకు కూడా ఉండకూడదన్నారు. వైఎస్సార్ కొన్న స్థలంలో, టిడ్కో ఫ్లాట్ల పునాదులు వేసి చంద్రబాబు వదిలేసాడని, కనీసం కాంట్రాక్టర్ కు కూడా డబ్బు చెల్లించలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేసి, పూర్తి స్థాయి అభివృద్ధి చేసిన లబ్ది దారులకు అప్పగించిన ఘనత సీఎం జగన్ దన్నారు 75ఏళ్లు వచ్చి కూడా చంద్రబాబు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని, ఎన్టీఆర్ గంజాయి మొక్క అని చెప్పి, సీఎం పదవి దోచుకున్న రోజులను ఎవ్వరూ మర్చిపోరని ప్రశ్నించారు. కాంగ్రెస్ దగ్గర ఓనమాలు నేర్చుకున్న చంద్రబాబు మా గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, మరదలిని చంపి, తమ్ముడిని పిచ్చోడిని చేసిన దుర్మార్గుడు చంద్రబాబుకు తన గురించి మాట్లాడే అర్హత లేదని కొడాలి నాని పేర్కొన్నారు. తనకు బూతుల కోటలో ఎమ్మెల్యే పదవి వస్తే, కోతల కోటాలో చంద్రబాబుకు వచ్చిందా అని కొడాలి ప్రశ్నించారు.

## మొబైల్ ఎఐ యుగంలోకి ప్రవేశించిన శాంసంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద విని యోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, మొబైల్ ఏఐ యొక్క కొత్త శకానికి నాంది పలుకుతూ తన తాజా గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా , గెలాక్సీ ఎస్ 24 ప్లస్, గెలాక్సీ ఎస్ 24 స్మార్ట్‌ఫోన్‌ల కోసం ప్రీ-బుకింగ్‌లను ప్రారంభిం చింది. గెలాక్సీ ఎస్24 సిరీస్ సౌకర్యవంతమైన కమ్యూనికేషన్‌ను సాధ్యం చేస్తుంది. గెలాక్సీ ప్రోవిజువల్ ఇంజిన్‌తో సృజనాత్మక స్వేచ్ఛను పెంచు తుంది. గెలాక్సీ వినియోగదారులు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా కనుగొంటారో మార్చే శోధన కోసం కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది.

## లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రవాస భారతీయులు, వెల్వ డం ప్రముఖులు లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డిని, విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మైలవరం మండలం వెల్వడంలోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ నానికి, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కి జయప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. పలు విషయాలను చర్చించారు.విద్యాప్రదాత దివంగత లకిరెడ్డి బాలిరెడ్డి చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఆడుదాం ఆంధ్ర



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** స్థానిక కమ్యూనిటీ హాల్లో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయిలో గెలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని క్రీడాకారులకు, బహుమతులను, సర్టిఫికెట్స్ అందజేశారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు, భవిష్యత్తులో వారు క్రీడారంగంలో రాణించడానికి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఆడుదాం ఆంధ్రా మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి మన గ్రామానికి, మన మండలానికి, మంచి పేరు తీసుకురావాలని,మన ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఇంతటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎంఈఓ పజ్జూరు వెంకట నరసింహారావు, జి కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, మునగపాడు గ్రామ సర్పంచ్ పగడాల వెంకటేశ్వర రావు, చెర్వుమాధవరం సర్పంచ్ సరస్వత ఈవోపీ ఆర్ డి భారతి ఏవో ఈశ్వరి దేవి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## "బాలే మస్తాన్ షా వలి" దర్గా ఉర్సు మహోత్సవం



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** పట్టణ శివారు చందాపురం రోడ్డులో గల "హజ్రత్ సయ్యద్ బాలే మస్తాన్ షా వలీ" దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన గంధం ఊరేగింపు కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.పాత బస్టాండ్ సమీపంలో గల ముస్లిం మత పెద్దల నివాసం నుండి మేళ తాళాలతో ప్రారంభమైన గంధం ఊరేగింపు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కి"హజ్రత్ సయ్యద్ బాలే మస్తాన్ షా వలీ" దర్గా కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ముస్లిం ఆనవాయితీ ప్రకారం సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేమా సురేష్ బాబు జన్మదిన వేడుకలు







**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** వేమా సురేష్ బాబు రానున్న రోజుల్లో అత్యున్నత పదవులు అలంకరించాలని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఆకాంక్షించారు. స్థానిక వైసిపి పట్టణ అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు జన్మదిన వేడుకలు వి ఎస్ బి యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నందిగామ వైసీపీ పార్టీ కి అత్యధిక మెజారిటీ కంచికచర్లలో సురేష్ బాబు సారధ్యంలోనే వస్తుందని జోష్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మరొకసారి మొండితోక జగన్ మోహన్ రావుకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇదే ఆగరా భిమానాలు సురేష్ బాబుకు మీరు అందించాలని అభిలాషించారు .వి ఎస్ బి యూత్ బుధవారం అర్ధరాత్రి 12 గంటల నుండి భారీ మొత్తంలో బాణా సంచా పేల్చి సందడి చేశారు. ఉదయం నుండి బొకేలు కేక్ కటింగ్ లు స్వీట్ బాక్సులతో వారు కోలాహలంగా గడిపారు .స్థానిక జుజ్జు రోడ్డు గొట్టుముక్కల రోడ్డు జాతీయ రహదారిపై పెద్ద మొత్తంలో బ్యానర్లు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి ఇరుపక్కల పోల్ బ్యానర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక అరుంధతి కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీ, బంకు సెంటర్లలో సురేష్ బాబు అభిమానులు కేక్ కటింగ్ చేయించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి కాలనీలో యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సురేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు సురేష్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆశించారు. చిన్న వయసులోనే రాజకీయంగా ఎదుగుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న సురేష్ కు తన ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు ఈ వేడుకలు పురస్కరించుకొని నెహ్రూ సెంటర్ జాతీయ రహదారి ప్రక్కనగల వైసిపి ఆఫీస్ ఎదురుగా సభా వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదికను రంగురంగుల బెలూన్లతో అలంకరించి అందరిని ఆకట్టుకునే విధంగా చేశారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సురేష్ బాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ రిలీజ్ చేసిన ఎంపీపీ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు ఎంపీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శరత్ కుమార్ ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మని మర్యాదపూర్వకంగా కలిసి రేపు జరగనున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సంబంధించిన పోస్టర్ ను విడుదల చేయించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయవల్సిందిగా పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, బేతపూడి నర్సయ్య,దుగ్గిరాల పాడు ఉప సర్పంచ్ కోపూరి రాంబాబు ,శ్రీనివాసరావు , ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



**పెడన, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశామని పురపాలక సంఘ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ అన్నారు ఈ మేరకు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతినిత్యం తెల్లవారుజామున పట్టణ ప్రధాన రహదారులు మన చుట్టుపక్క పరిసరాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమమునకు 19వ వార్డు కౌన్సిలర్ శిరివెళ్ళ జయేష్, 18వ వార్డు ఇన్ చార్జ్ కోమట్ల అనిల్ కుమార్, 23వ వార్డు ఇన్ చార్జ్ ఉమ్మిటి శ్రీను, పట్టణ వైయస్సార్సీపి యువ నాయకులు కటకం నాగ కుమార్, పురపాలక సంఘ సీనియర్ అసిస్టెంట్ డి. పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ అవినీతి కేసు విచారణ ముమ్మరం

### అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కేసు నీరుకారుస్తున్న వైనం

### ప్రతిపక్షం ప్రేక్షక పాత్ర ఆంతర్యం ఏమిటో..?





(ఫైల్ ఫోటో)

**వత్సవాయి జనవరి 18 మేజర్ న్యూస్ :** వత్సవాయి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ దాడుల్లో తహసీల్దార్, ఆళ్ళూరుపాడు గ్రామ సర్పంచ్ పట్టుబడిన విషయం విధితమే. ఆళ్ళూరుపాడు గ్రామానికి చెందిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధి అయినా పణితి గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు మండల తహసీల్దార్ పి.వైకుంఠ రావు గ్రామ సర్పంచ్ వై నరేంద్రను పథకం ప్రకారం అదుపులోకి తీసుకోవడం నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది. అల్లూరుపాడు గ్రామ రెవిన్యూ పరిధిలో గల ఇనాం భూములు పరిష్కరానికి ఒక ఎకరానికి రూ.60 వేలు గ్రామ సర్పంచ్ వసూలు చేసి తహసీల్దార్ కి అప్పచెప్పే విధంగా స్థానిక ప్రజాప్రతినిధి సమక్షంలో ఒప్పందం కుదిరినట్లు అధికార పార్టీ నాయకుల నుండే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న ప్రతి పక్ష నాయకులు ప్రేక్షక పాత్ర పోషించడం ఆంతర్యం ఏమిటో? అధికార పార్టీ నాయకులు ఏసీబీ అధికారులపై ఒత్తిడి వల్ల కేసును నీరుగారిచే విధంగా ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నట్లు సమాచారం. తహసీల్దార్‌కు స్థానిక నాయకుడి సహకారం జిల్లా అధికారుల అండ దండలతోనే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఈ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి కనుసన్నలలోనే తహసీల్దార్ పని చేయడం జరిగిందని ఆయన అక్రమ సంపాదనలో స్థానిక ప్రజాప్రతినిధితో పాటు జిల్లా అధికారులకు కూడా చేతివాటాలు పంపుతున్నట్లు ఈ ప్రాంతవాసులు గుసగుసలాడుతున్నారు. కొంతమంది రెవెన్యూ బ్రోకర్ల సహకారంతో ఈ మండలంలో అనేక అవినీతి అక్రమాలకు తహసీల్దార్ పాల్పడటం జరిగిం దని రికార్డులను పరిశీలించి ఏసీబీ అధికారులు రైతుల ద్వారా విచారణ జరిపించి అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రస్తుతం ఫిర్యాదుదారుడుపై రాజకీయ ఒత్తిడి ప్రయోగిస్తున్నట్లు, అలాగే రైతుల నుండి కూడా ఏసీబీ అధికారులకు, అధిష్టానం ఆదేశాల వలన తగిన సహకారం అందనట్లు తెలుస్తుంది. ఈ కేసులో ఏసీబీ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి లోనై కేసును ఎలా మలుపు తిప్పుతారో వేచి చూడాల్సిందే....

# గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తోట కరుణ వెంకయ్యకి శుభాకాంక్షలు



**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా నియమితులైన వైఎస్ఆర్సీపీ కృష్ణజిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య సతీమణి తోట కరుణ వెంకయ్య కి గురువారం నాడు తోట వెంకయ్య కార్యాలయం లో స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ఉమా ఐశ్వర్య ట్రేడర్స్ అధినేత గొపిశెట్టి వీరస్వామి, యువ నాయకుడు గొంతెన రాజ్ కుమార్ బాపులపాడు కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ యర్రంశెట్టి రామాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్, ఉమా ఐశ్వర్య ట్రేడర్స్ అధినేత గొపిశెట్టి వీరస్వామి, యువ నాయకుడు గొంతెన రాజ్ కుమార్, బాపులపాడు కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ యర్రంశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ... వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా గన్నవరం రైతుబజార్ అభివృద్ధికి, స్టాల్స్ విస్తరణకు అన్ని సదుపాయాలతో కృషి చెయ్యాలని వారు కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని తద్వారా ప్రజలకు సేవలు చెయ్యాలని గొపిశెట్టి, యర్రంశెట్టి,సంకాబత్తుల,గొంతెన ఆకాంక్షించారు. గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తోట కరుణ వెంకయ్య మాట్లాడుతూ.. గన్నవరం మార్కెట్ యాడ్ అందరి సహకారంతో ముందుకు వెళతానని ఆమె అన్నారు. గన్నవరం ప్రాంతంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ సమాజానికి అద్భుతమైన సేవలు చేస్తున్నారని ముఖ్యంగా దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సదుపాయాలతో కూడిన సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆమె అన్నారు. కరోనా క్లిష్టమైన సమయంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వేలాదిమంది కి సహాయం చేసారని కరుణ వెంకయ్య అన్నారు. స్పందన గన్నవరం ప్రాంతంలో దివ్యాంగులకు ఒక వరమని సామాజిక బాధ్యతతో మనమంతా స్పందన మానసిక వికాస కేంద్రానికి తోడ్పాటు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని తోట అన్నారు. నిరంతరం పేదలకు వృద్దులకు విద్యార్ధులకు, వితంతువులకు ముఖ్యంగా దివ్యాంగుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను సెక్రటరీ రజిత వెంకట్ ను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ తోట అభినందనలు తెలిపారు. స్పందన మానసిక వికాస కేంద్రానికి తోడ్పాటు అందిస్తామని చైర్ పర్సన్ తోట కరుణ వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా వి.ఆర్.ఓ ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అర్జున్ రావు, బుజ్జి, మాధవ రావు, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ కార్యక్రమాలు అభినందనీయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ సహాయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని కృష్ణ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ బ్రహ్మచారి అన్నారు. గురువారం మచిలీపట్నం సహాయ ఫౌండేషన్ సేవా క్యాంటీన్ ప్రాంగణంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో న్యాయ నిర్ణేతలుకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా చేయడం జీవితం లో బాధ్యతగా ఏర్పాటు చేసుకోవాలని తల్లిదండ్రులు పిల్లలకు విద్యార్థి దశ నుండి అలవాటు చేయాలని అన్నారు. సహాయ పౌండేషన్ గత ఐదు సంవత్సరాలుగా 1300 పైగా సేవా కార్యక్రమాలు చేసి ఇప్పటికే రెండుసార్లు ఉత్తమ సేవా సంస్థగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందటం జరిగిందని అన్నారు. సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీలి మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఏ స్వచ్ఛంద సంస్థ చేయని విధంగా సహాయ ఫౌండేషన్ సంక్రాంతి సందర్భంగా మూడు రోజులు చేసిన కార్యక్రమాలు ప్రజల మన్ననలుపొందిందని అన్నారు. తెలుగు వారికి గల సంస్కృతి సాంప్రదాయాన్ని నేటి తరానికి రాబోయే తరానికి అందించడంలో సహాయ ఫౌండేషన్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. సహాయఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ బాషా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరిగిన సంగీత, నృత్య, ఫ్యాన్సీ డ్రెస్సులు, ముగ్గులు, మెహందీ పోటీలలో400 మంది పైగా పోటీలలో పాల్గొన్నారు అని సుమారు 3000 మంది ఈ కార్యక్రమాలకు హాజరైనట్లు తెలియజేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పాటల పోటీలలో న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించిన కాళీపట్నం ఉమా,డాక్టర్ విజయలక్ష్మి ,ఏ శ్యామల, డాన్స్ పోటీలలో జడ్జెస్ గా వివరించిన నాగేంద్రబాబు,అశ్విని కుమార్,అఖిల, పూర్ణచంద్రరావు మాస్టర్ లను ముగ్గుల పోటీలలో న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించిన శ్రీకాకుళం రాణి ఘంటసాల కుమారి మెహందీ పోటీలలో జరీనా షాన్, స్వాతిని ఫాన్సీ డ్రెస్ కాంపిటేషన్లో సుకన్య మరియు జ్యోతి లను సన్మానం చేసి మెమొంటోలు అందాచేశారు. సహాయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ కృష్ణ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ బ్రహ్మచారి 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి తాను కూడా సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఉస్మాన్ భాష, లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ, మహిళా విభాగం కార్యదర్శి నూర్జహాన్, కోశాధికారి ఎం.లక్ష్మీకాంతం, తోట విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

### బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించేందుకు

# ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం గొప్ప చారిత్రాత్మక ఘట్టమని, ఆ మహోన్నత కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం సామాజిక సమత సంకల్పం కార్యక్రమం లో భాగంగా, శుక్రవారం విజయవాడలో డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సందర్భంను పురస్కరించుకొని మచిలీపట్నం కోనేరు సెంటర్ నుండి డా. బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ (పాత లక్ష్మి టాకీస్ సెంటర్) డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. తొలుత రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సోషల్ వెల్ఫేర్ డిడి షేక్ షాహిద్ బాబు, మునిసిపల్ కమీషనర్ చంద్రయ్య, డిఆర్‌డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎస్ఆర్ ప్రసాద్ తదితర అధికారులు కోనేరు సెంటర్ నుండి మారథాన్ ర్యాలీ ప్రారంభించారు. గరికపర్రు గ్రామానికి చెందిన రాజీవ్ డప్పుల బృందం పలు విన్యాసాలతో కనక తప్పెట్ల మోగిస్తుంటే ఆ సందడి నడుమ ఎంతో ఉత్సాహంగా ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన విజయవాడ నగరం ప్రజాదరణ పొందిన గొప్ప పర్యాటక కేంద్రంగా త్వరలో మారబోతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, మచిలీపట్నం మాజీ మునిసిపల్ చైర్మెన్ షేక్ సలార్ దాదా, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, దళిత జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మెన్, రాష్ట్ర క్రిస్టియానిటీ మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు జక్కుల ఆనందబాబు, దళిత నాయకులు బూరుగు రామారావు, ప్రత్తిపాటి ప్రేమ్ కుమార్, తప్పిడి రాజు, దార్ల చెన్నకేశవ, శీనయ్య, గడదేసి బాలజేసు, అరిసె శ్రీహరి, కర్రా సునీల్ కుమార్, మద్దాల కృష్ణకుమార్, కొసనం క్రాంతి కుమార్, పలువురు ఎస్.సీ. ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నాయకులు మృతి పార్టీకి తీరని లోటు



**వత్సవాయి జనవరి 18 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఒక అరుణ కెరటం భూ నుండి దివికేగిసింది అనే వార్త సిపిఎం పార్టీకి తీవ్ర దిగ్భ్రాంతిని కలగ జేసింది. పార్టీ సీనియర్ సభ్యులు మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన సాదినేని వెంకటేశ్వర్లు 67, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు కలిగి ఉన్నారు. తుది శ్వాస వరకు సిపిఎం పార్టీ సభ్యులుగా కొనసాగారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల కమిటీ సభ్యులు మండే పూడి చంద్రశేఖర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, పార్టీ సభ్యులు గంగుల వెంకయ్య, పెంటి వెంకటేశ్వర్లు, భూతపల్లి బిక్షం, పెంటి వెంకయ్య, ఏసుపోగు వెంకటరత్నం పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి రమేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## వరలక్ష్మి అంతిమ యాత్రలో ఎమ్మెల్సీ అరుణ్



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** పట్టణ శివారు గరికపాటి నగర్ లో మున్సిపాలిటీ చైర్మన్ మండవ వరలక్ష్మి పార్థివదేహాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి, పూలమాలలు వేసి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి మృతి బాధాకరమని, అనారోగ్యం నుండి క్రమంగా కోలుకుంటున్నారు అనుకునేలోపు ఆమె మన మధ్య నుండి దూరం అవ్వటం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు, ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల వేదింపుల మనస్థాపంతో వ్యక్తి మృతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైయస్ఆర్‌సిపి నేతలు, ప్రజాప్రతినిధులు పంచాయితీ అధికారుల వేదింపులు తాళలేక మనస్థాపంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుందని టీడీపీ నేతలు ఆరోపించారు. అవనిగడ్డ 4 వ వార్డులోని (ఉరకరేపు) నివాసం ఉంటున్న యాసం శ్రీనివాసరావుతో పాటు అతని కుటుంబ సభ్యులు టిడిపి సానుభూతి పరులు కావడంతో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అండగా ఉండటంతో జీర్ణించుకోలేని నియోజకవర్గ స్థాయి అధికార పార్టీ ప్రజా ప్రతినిధి, కృష్ణా గుంటూరు జిల్లాలకు చెందిన ముఖ్య నేతతో పాటు స్థానిక వైసీపీ నేతలు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులపై కక్ష్య సాధింపులకు పాల్పడటంతో అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులు వత్తుతూ పంచాయితీ ఇఓ సైతం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులపై కూడా దురుసుగా వ్యవహరించడంతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం మృతి చెందారన్నారు. గురువారం విషయం తెలుసుకున్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ శ్రీనివాసరావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా నివాసం ఉంటున్న స్థలం ప్రభుత్వానికి చెందినది అంటూ పంచాయితీ కార్యదర్శి గత సంవత్సర కాలంగా అన్నీ విధాలుగా ఇబ్బంది పెడుతూ టిడిపికి సానుభూతి పరుడుగా ఉన్న శ్రీనివాసరావు ఉంటున్న స్థలాన్ని అధికార నేతల అండతో స్వాదీనం చేసుకుని రహదారిని ఏర్పాటు చేయడం, ఈ విషయంపై శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులతో హై కోర్డును ఆశ్రయించగా, న్యాయస్థానం స్టే విధించినప్పటికి అధికార పార్టీ నేతల మాటలు విని న్యాయస్థానం ఆదేశాలను సైతం బేకాతరు చేస్తూ పంచాయితీ ఇఓ రాత్రికి రాత్రే రహదారి నిర్మించారన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టద్దు అన్నందుకు శ్రీనివాసరావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్‌లో ఉంచి వేదించడంతో మనస్థాపంకు చెందిన శ్రీనివాసరావు తీవ్ర అనారోగ్యానికి గురై మంచానికి పరిమితమై మృతి చెందారన్నారు. అధికార పార్టీ నేతల అహంకారానికి శ్రీనివాసరావు మృతి చెందారన్నారు.

# జిల్లాలో 23,270 మంది లబ్ధిదారులకు వడ్డీ తిరిగి చెల్లింపు






మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ నవ రత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం కింద జిల్లాలో 23,270 మంది లబ్ధిదారులకు రు.3.23కోట్లను వడ్డీ తిరిగి చెల్లింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి లోని వారి క్యాంపు కార్యాలయం నుండి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు రు.46.90 కోట్ల వడ్డీ రియంబర్స్మెంట్ను బటన్ నొక్కి వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ విసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, డిఆర్‌డి ఎపిడి, పిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా హౌసింగ్ అధికారి జీవీ సూర్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్టీసి జోనల్ చైర్మన్ తో కలిసి 23,270 మంది లబ్ధిదారులకు 3.23 కోట్ల రూపాయల మెగా నమూనా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలను పేదలకు ఉచితంగా అందించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి యూనిట్కు రు.1.80 లక్షల చొప్పున లబ్ధిదారులకు అందివ్వడమే కాకుండా ఉచిత ఇసుక ఇవ్వటం ద్వారా 15 వేల రూపాయలు, సిమెంటు స్టీలు మెటల్ ఫ్రేమ్లు ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రి తక్కువ ధరలకు అందించడంతో ఇంకో 40 వేల రూపాయల మేరకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. మరోవైపు పావలా వడ్డీకే రు.35వేల బ్యాంకు రుణం కూడా అందిస్తోందన్నారు. ఆ వడ్డీ భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తూ ఉందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 70,630 మంది లబ్ధిదారులకు రు.248.83 కోట్ల బ్యాంకు అందించడం జరిగిందన్నారు. ఇందులో ఈ దఫా 23,270 మంది లబ్ధిదారులకు రు.3.23 కోట్ల వడ్డీ రాయితీ కింద తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ వడ్డీ రాయితీ మొత్తాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**లబ్ధిదారుల అభిప్రాయాలు:**



**వల్లభుని శివపార్వతి పెద్దకరగ్రహారం, క్యాంబెల్ పేట బందర్ మండలం:** డ్వాక్రా సంఘంలో సభ్యురాలుగా ఉంటూ బుక్ కీపర్ గా పనిచేస్తున్నాను. 2021లో రెండు సెంట్లు స్థలము ఇచ్చారు అందులో ఇల్లు కట్టుకొని ఆరు నెలల కిందట గృహప్రవేశం చేశాను. ఇల్లు కట్టుకొనుటకు ప్రభుత్వం నుండి 1.80 లక్షల రూపాయలు అంది, ఇది కాక 35 వేల రూపాయల బ్యాంకు రుణము పావలా వడ్డీకే తన బ్యాంకు ఖాతాకు జమైంది. ఆ వడ్డీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి తిరిగి తమకు చెల్లించడం ఎంతో ఆనందంగా ఉంది. పేదలను వివిధ పథకాల ద్వారా ఆదుకుంటున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.



**వన్నంశెట్టి భారతి, అరిసెపల్లి, బందరు మండలం:** డ్వాక్రా సంఘంలో సభ్యులుగా ఉన్నాను, కుట్టు మిషన్ ద్వారా జీవనం సాగిస్తున్నాను. ఒక సంవత్సరం కింద ఇంటి స్థలము, ఇల్లు మంజూరయ్యాయి. ఇంటి నిర్మాణం కోసం రు.1.80 లక్షల ప్రభుత్వం నుంచి అందిందని, అలాగే 35 వేల రూపాయల బ్యాంకు రుణం కూడా వచ్చింది. ఆ పైకంతో తాను బేస్మెంట్, గోడల వరకు ఇల్లు కట్టుకున్నాను. ఇంటి నిర్మాణం కోసం ఇసుక, స్టీలు సిమెంటు అందచేస్తున్నారు. ఇంటి నిర్మాణం కోసం వివిధ పథకాల కింద తనకు సహాయం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ వెంకట్రావు డి ఈ రమేష్ బాబు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు



**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలో కొనసాగుతున్న అంగన్వాడీలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సమాధానం తెలియజేస్తూ పత్రాలను సిడిపిఓ కి గురువారం అంగన్వాడీలు సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... షోకాజ్ నోటీసులో "ప్రభుత్వం పొందుపర్చినటువంటి విధులను, బాధ్యతలను విస్మరించి ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించలేదనే" ఆరోపణ పూర్తి అవాస్తవం అన్నారు. అంగన్వాడీల సమాధానంతో ప్రభుత్వం అంగీకరించని యెడల వారికీ వ్యక్తిగతంగా వాదనలు వినిపించుకునే అవకాశం కల్పించాలని కోరారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం విచారించకుండా వారి పై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని విన్నవించారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. అంగన్వాడి సంఘం నాయకులు రమాదేవి మాట్లాడుతూ... నోటీసులోని 11వ పాయింట్ ప్రకారం మా యూనియన్ ఏ.పి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) చట్ట ప్రకారం నోటీసు ఇచ్చి నిర్వహిస్తున్న సమ్మెలో 12వ తేదీ నుండి మా యూనియన్ పిలుపు ప్రకారం సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. చట్ట ప్రకారం జరుగుతున్న సమ్మె మధ్యలో ఏపి రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి 6వ తేదీ నుండి కక్షకట్టి, సమ్మెను అణచాలనే దురుద్దేశంతో జి.వో.నెం.2 ద్వారా సమ్మెను నిషేధించిం దని మండిపడ్డారు. సమ్మెను నిషేధించడం, సమ్మెను విరమింపజేయాలనే దురుద్దేశంతో నే చేశారని స్పష్టంగా అర్థమవుతుందని, మేము సమ్మె ప్రారంభించినప్పుడు చట్టబ ద్ధం అయిందన్నారు. కానీ జనవరి 6వ తేదీనుండి చట్ట వ్యతిరేకం ఎలా అవుతుందని ? ఏ.పి. రాష్ట్ర ప్రభుత్వం మాకు గత 4 సంవత్సరాల నుంచి వేతనాలను పెంచలేదని, వేతనాలను పెంచకూడదనే మొండి వైఖరి తీసుకున్నదని వివరించారు. 2018లో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనం నెలకు వర్కర్లకు రూ.3,500లు, హెల్పర్లు, మినీలకు రూ.2,500లు పెంచిందని, మాకు ప్రస్తుత వేతనం వర్కర్లకు రూ.11,500లు, హెల్పర్లు, మినీలకు రూ.7,000లు మాత్రమే. 2019లో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,000లు మాత్రమే పెంచారన్నారు. గత నాలుగు సంవత్సరాలలో ధరలు విపరీతంగా పెరిగినందువల్ల మా జీతాలు పెంచమని అడుగుతున్నామని తెలిపారు. ఈకాలంలో నిత్యావసర సరుకులైన బియ్యం రూ.25 నుండి రూ.60లకు, వంటనూనెలు రూ.80 నుండి రూ.180కి, పప్పుదినుసులు కిలో రూ.90ల నుండి రూ.180లకు, పెట్రోల్, డీజిల్ ధరలు రూ.60ల నుండి రూ.110కి, కరెంటు బిల్లు గతంలో నెలకు రూ.150 కాగా ప్రస్తుతం రూ.700లు, గ్యాస్ సిలిండర్ రూ.700ల నుండి రూ.1100లకు పెరిగాయని గుర్తు చేశారు.. ఈ ధరలకనుగుణంగా మా వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచలేదు. వేతనాలను పెంచమని, ఇతర సమస్యలు పరిష్కరించమని కోరుతూ నేను సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు వివరించారు. మా జీతం పెంచి త్వరగా సమ్మెను పరిష్కరించాలని కోరారు. అనంతరం పత్రాలను ప్రదర్శించి నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు బేతా శ్రీనివాసరావు, ఆంజనేయులు, అంగన్వాడి సంఘం నాయకులు సాంబ పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా సర్వే

**సేకరించిన సమాచారం మూడు అంచెల పద్ధతిలో పునః పరిశీలన**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కుల గణన సర్వేలో భాగంగా నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా సర్వే ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన నగరంలోని తన బంగ్లాలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేపై వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 28 తేది వరకు పది రోజులు పాటు జరిగే ఈ కుల గణన సర్వే ప్రతి సచివాలయ పరిధిలోని వాలంటీర్ల సహకారంతో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహి స్తారన్నారు. సేకరించిన ఈ సమాచారం ఫిబ్రవరి 5 నుంచి 15 తేది వరకు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో సంబంధిత అధికారులతో మూడంచెల పద్ధతిలో పున పరిశీలించటం జరుగుతుందన్నారు. సేకరించిన సమాచార మునకు ఇంటిలోని కుటుంబ యజమాని, వాలంటీర్, సచివాలయ సిబ్బంది వారి ధ్రువీకరణే ప్రామాణికమని స్పష్టం చేశారు. కుటుంబంలోని ఇతర సభ్యులు పనుల నిమిత్తం వలస పోవడం, చదువులతో పిల్లలు అందుబా టులో లేకపోవడం వంటి సందర్భాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలకు యజమాని ఇచ్చే సమాచారమే తుది ప్రామాణికమని పేర్కొన్నారు. సర్వేలో కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలనే నమోదు చేస్తారని, వారిచ్చిన సమాచా రమునకు నిరూపణగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు చూపించాల్సిన అవస రం ఏమీ లేదని తెలిపారు. ఈ సర్వేకు సంబంధించి ఇప్పటికే సంబంధిత అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారిగా చేపట్టిన ఈ కులగణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజల సామాజిక స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సర్వేలో నమోదు కావాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా వాసులను కోరారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ షాహిద్ బాబు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం తాళ్లపాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998వ 10వ తరగతి విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఆనాటి విద్యార్థులు కూర్చున్న తరగతి గదులలో తిరిగి ఆనాటి తీపి జ్ఞాపకాలను చదువుకున్న విషయాలను ఆనాటి గురువులు చెప్పిన పాఠ్యాంశాలను నెమర వేసుకున్నారు. విద్యార్థులు సకుటుంబముగా విచ్చేసి ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. భోజన విరామం తరువాత ఆనాటి గురువులైన కాట్లూరి రా మ్మోహన్ రావు ప్రథమ శ్రేణి తెలుగు పండితులు, కె.వి నరసింహారావు ద్వి తీయ శ్రేణి తెలుగు పండితులు, సిహెచ్ శ్రీరామమూర్తి మాస్టారు లను ప్రస్తుత హెచ్ఎం ఎం జోస్నా దేవి ఇతర ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు.

## వింగ్స్ అవుట్ రిచ్ ఫౌండేషన్‌లో కుటుంబ సమేతంగా నిర్వహించుకున్న జన్మదిన వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం బీచ్ దగ్గర ఉన్న వింగ్స్ అవుట్ రిచ్ ఫౌండేషన్‌లో గత రాత్రి సుభాకర్ వాళ్ల అబ్బాయి కృప సుమన్యు (జాయ్) పుట్టినరోజు వేడుకలను యానాది పిల్లల మధ్య జరుపుకున్నారు. అనంతరం వాళ్లకి భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో, సుభాకర్ కుటుంబ సభ్యులు, బంధువులు మరియు వింగ్స్ అవుట్ రిచ్ ఫౌండేషన్ డైరెక్టర్ పాతపాటి దేవదాసు తదితరులు పాల్గొన్నారు.